VARTHAA SAKSHAMU

RNI.Title Code: APTEL/25/A5153

వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 28 | ఆదివారం 28 జూన్, 2026 | పేజీలు : 8 | వెల : 2/-

సుప్రీం కోర్టు తీర్పు.. దశాబ్దాల నాటి ఆస్తి తగాదాకు ఫుల్ స్టాప్

జూన్ 27 వార్త సాక్ష్యం

నాలుగు తరాలుగా కొనసాగుతున్న ఒక భూవివాదానికి సుప్రీం కోర్టు తాజాగా ఫుల్ స్టాప్ పెట్టింది. భూమికి సంబంధించిన 1957 నాటి సేల్ డీడ్ చట్టబద్ధమేనంటూ జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిన్ ఎన్.వి అంజరియాల తో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించడంతో వివాదానికి ఫుల్ స్టాప్ పడింది. - మిగతా2లో

వచ్చే ఏడాది భారత్‌కు ట్రంప్.. త్వరలో ట్రేడ్ డీల్: అమెరికా విదేశాంగ మంత్రి

జూన్ 27 వార్త సాక్ష్యం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది ఆరంభంలో భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని అగ్రరాజ్య విదేశాంగ మంత్రి మార్కో రుబియో వెల్లడించారు. ట్రంప్ భారత్ పర్యటన కోసం ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించామని, ఈ ఏడాది చివర్లో తాను భారత్‌కు వచ్చి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షిస్తానని తెలిపారు. - మిగతా2లో

గోదావరి వరదల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం సన్నద్ధం కావాలి

జూన్ 27 వార్త సాక్ష్యం

గోదావరి వరదల వల్ల ప్రజానష్టం, పంట నష్టం లేకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంతం భద్రాచలం, పినపాక నియోజకవర్గాల్లో వరదల పట్ల జిల్లా యంత్రాంగాన్ని సన్నద్ధం చేశామని తెలిపారు. కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గోదావరి వరదల నేపథ్యంలో ముందస్తు ప్రణాళిక పై శనివారం జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. - మిగతా2లో

హైదరాబాద్‌లో 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'.. సంచలన గౌరవం పై ట్రంప్ భావోద్వేగ ట్వీట్!

- పదవిలో ఉన్న అమెరికా అధ్యక్షుడికి ఈ తరహా గౌరవం చరిత్రలో ఇదే తొలిసారన్న ట్రంప్
- అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అధికారికంగా బోర్డు ఆవిష్కరణ
- అమెరికన్ దిగ్గజ సంస్థల కార్యాలయాలకు సమీపంలోనే ఈ కొత్త అవెన్యూ
- ఇరు దేశాల బంధానికి ప్రతీకగా రోడ్డు పేరు మార్చామన్న డిప్యూటీ సీఎం భట్టి

జూన్ 27 వార్త సాక్ష్యం

హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోనియూఎస్ కాన్సులేట్ ప్రధాన రహదారికి తెలంగాణ ప్రభుత్వం 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'గా నామకరణం చేసింది. ఈ అసాధారణ గౌరవం పట్ల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హర్షం వ్యక్తం చేస్తూ భారతదేశానికి, తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో హైదరాబాద్‌లోని రోడ్డు

పర్యాటక రంగం పై గొడ్డలి పార్టీ విష ప్రచారం

- పర్యాటక రంగంలో 24 నెలల్లోనే రూ.19,400 కోట్ల పెట్టుబడులు
- గొడ్డలి పార్టీ హయాంలో టూరిజం రంగం నిర్వీర్యం
- బీచ్ షాక్స్ ఏర్పాటుపై గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం
- జగన్ హయాంలో అన్ని రంగాలు విధ్వంసం
- ఏపీ టీడీసీ ఛైర్మన్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు నూకసాని బాలాజీ

విజయవాడ జూన్ 27 వార్త సాక్ష్యం

ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం గత విధ్వంసకర పాలన నుండి బయటపడి, అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు నూకసాని బాలాజీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో రాష్ట్ర పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కుతోందని ఆయన వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. - మిగతా2లో

హైదరాబాద్ మెట్రో రైల్ అదనపు ఎండీగా అజిత్ రెడ్డి

జూన్ 27 వార్త సాక్ష్యం

హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) అదనపు మేనేజింగ్ డైరెక్టర్‌గా సీనియర్ అధికారి బి.అజిత్ రెడ్డి నియమితు లయ్యారు. ఆయనకు ఈ అదనపు బాధ్యతలు అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు శనివారం ఉత్తర్వులుజారీచేశారు. - మిగతా2లో

హెలెన్ కెల్లర్ స్ఫూర్తితో దివ్యాంగులు ముందుకు సాగాలి: మంత్రి సీతక్క

జూన్ 27 వార్త సాక్ష్యం

దివ్యాంగుల కోసం రాష్ట్రంలోని 14 నైబర్‌హుడ్ సెంటర్లకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించే లక్ష్యంతో ఈ-ఆటోల పంపిణీని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. హెలెన్ కెల్లర్ జయంతి సందర్భంగా దివ్యాంగుల రవాణా సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఈ-ఆటోలను పంపిణీ చేయడం శుభపరిణామమని మంత్రి సీతక్క అన్నారు. - మిగతా2లో

శ్రీశైలాన్ని సందర్శించిన రాష్ట్ర దేవదాయశాఖ మంత్రివర్యులు

- ఆలయాలను దర్శించే ప్రతి భక్తుడికి మెరుగైన సేవలు
- అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం
- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి
- శ్రీశైలంలో భక్తుల సౌకర్యాలు, అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష నిర్వహించిన దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

VARTHAA SAKSHAMU
RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR

గోదావరి వరదల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం సన్నద్ధం కావాలి

జిల్లా అధికారులకు పలు కీలక అంశాల పై మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏపీఓ రాహుల్, మేయర్ మూడ్ గణేశ్, ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. గత వరదల అనుభవాలను పరిగణలోకి తీసుకుని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. వరదల వల్ల రహదారులు బ్లాక్ అయ్యే గ్రామాలను గుర్తించాలని సూచించారు. అత్యవసర వైద్యసేవలు, నిత్యావసర వస్తువుల రవాణాకు అడ్డంకులు లేకుండా యాక్షన్ ప్లాన్ ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

వచ్చే ఏడాది భారత్‌కు ట్రంప్.. త్వరలో ట్రేడ్ డీల్: అమెరికా విదేశాంగ మంత్రి

భారత్–అమెరికా బంధం ప్రస్తుతం ఎంతో బలంగా ఉందని మార్కో రుబియో పేర్కొన్నారు.వైట్‌హౌస్‌లో ఐఏఎన్ఎస్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూ లో రుబియో మాట్లాడారు. 'వచ్చే ఏడాది ప్రారంభంలో అధ్యక్షుడు ట్రంప్, భారత్ పర్యటనకు వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నాం. అదే మా లక్ష్యం' అని చెప్పారు. అలాగే, అమెరికాకు భారత్ అత్యంత సన్నిహిత భాగస్వామి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఉన్న స్నేహం ద్వైపాక్షిక బంధాలను మరింత బలోపేతం చేస్తోందని వ్యాఖ్యానించారు. అలాగే ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం పై చర్చలు తుది దశకు చేరుకున్నాయని కూడా రుబియో తెలిపారు.ఈ ఒప్పందం త్వరలోనే ఖరారయ్యే అవకాశాలు ఉన్నాయని, దీనివల్ల భారత్–అమెరికా ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలు మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

హెలెన్ కెల్లర్ స్ఫూర్తితో దివ్యాంగులు ముందుకు సాగాలి: మంత్రి సీతక్క

ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. హెలెన్ కెల్లర్ జయంతి సందర్భంగా దివ్యాంగుల రవాణా సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఈ-ఆటోలను పంపిణీ చేయడం శుభపరిణామమని మంత్రి సీతక్క అన్నారు. దివ్యాంగులు జీవితాన్ని సవాల్‌గా స్వీకరిస్తే అసాధారణ విజయాలను సాధించగలరని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, వారి అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. 'వైకల్యం అనేది కేవలం శారీరక లోపమే. మానవత్వంలేని వారే అసలైన దివ్యాంగులు. ఇతరులను అవమానించే అహంకారం కూడా ఒక రకమైన వైకల్యమే. పుట్టుకతో వచ్చిన లోపాలను తల్లిదండ్రుల ప్రోత్సాహం, సరైన శిక్షణ, సమాజం సహకారంతో అధిగమించవచ్చు. చూపు, వినికిడి లేకపోయినా హెలెన్ కెల్లర్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచారు' అని అన్నారు. 'దివ్యాంగులను చీదరించుకుండా వారికి అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తారు. బ్రెయిలీ వంటి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అనేక మంది దివ్యాంగులు తమ లక్ష్యాలను చేరుకుంటున్నారు. తల్లిదండ్రులపై ఉన్న ఆర్థిక, రవాణా భారాన్ని తగ్గించడానికే ఈ-ఆటోల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాం' అని సీతక్క చెప్పారు.

హైదరాబాద్ మెట్రో రైల్ అదనపు ఎండీగా అజిత్ రెడ్డి

హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) అదనపు మేనేజింగ్ డైరెక్టర్‌గా సీనియర్ అధికారి బి. అజిత్ రెడ్డి నియమితులయ్యారు. ఆయనకు ఈ అదనపు బాధ్యతలు అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అజిత్ రెడ్డి పరిశ్రమలు, వాణిజ్య శాఖ పరిధిలోని 'ఇన్వెస్ట్ తెలంగాణ' చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ)గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2012 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్స్ సర్వీస్ (ఐడీఈఎస్) అధికారి అయిన అజిత్ రెడ్డికి, రాష్ట్రంలోని పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలలో భాగంగా ఈ కొత్త బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ నగరంలో పట్టణ రవాణా మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే క్రమంలో ఈ నియామకం అత్యంత కీలకమైనదిగా భావిస్తున్నారు. ప్రస్తుతం సర్ఫరాజ్ అహ్మద్ హెచ్ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశమై మెట్రో రైలు విస్తరణ పై చర్చించారు.

హైదరాబాద్‌లో 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'.. సంచలన గౌరవం పై ట్రంప్ భావోద్వేగ ట్వీట్

తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో హైదరాబాద్‌లోని రోడ్డు ప్రారంభోత్సవ చిత్రాలను పంచుకుంటూ ట్రంప్ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. "భారతదేశంలోని హైదరాబాద్‌లో నూతనంగా ఏర్పాటైన 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'.. పదవిలో ఉన్న ఒక అమెరికా అధ్యక్షుడికి ఈ విధంగా గౌరవం దక్కడం చరిత్రలోనే ఇదే తొలిసారి. థాంక్యూ!" అని ఆయన పేర్కొన్నారు. గతంలో 'యూఎస్ కాన్సులేట్ రోడ్డు'గా పిలిచిన నానక్‌రామ్‌గూడ లోని ఈ రహదారి.. అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయానికి ఆనుకుని ఉంటుంది. గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి ప్రపంచ ప్రసిద్ధ అమెరికన్ ఐటీ దిగ్గజాల క్యాంపస్‌లు కూడా ఈ రోడ్డు పరిసరాల్లోనే ఉన్నాయి. అమెరికాకు స్వాతంత్ర్యం సిద్ధించి 250 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించిన 'ఫ్రీడమ్ 250' వేడుకల వేదికగా ఈ వారం ప్రారంభంలో నూతన నామకరణ ఫలకాన్ని అధికారికంగా ఆవిష్కరించారు. భారత్–అమెరికా దేశాల మధ్య ఉన్న దృఢమైన ద్వైపాక్షిక సంబంధాలకు, గ్లోబల్ టెక్ హబ్‌గా అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ సాధిస్తున్న వృద్ధికి ఈ నిర్ణయం ఒక నిదర్శనమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. 2025 చివరలో జరిగిన యూఎస్–ఇండియా స్ట్రాటజిక్ పార్ట్నర్‌షిప్ ఫోరమ్ సదస్సులోనే రేవంత్ రెడ్డి ఈ ప్రతిపాదనను ప్రకటించారు. కాగా, ఈ ప్రతిష్ఠాత్మక బోర్డు ఆవిష్కరణ కార్యక్రమంలో భారత పర్యటనలో ఉన్న అమెరికా రాయబారి సెర్గియో గోర్, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలు స్వయంగా పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు తీర్పు.. దశాబ్దాల నాటి ఆస్తి తగాదాకు ఫుల్ స్టాప్

ఈ కేసులో అప్పీలు చేసుకున్న సరాఫత్ అలీ పూర్వీకులు 1957లో హరిద్వార్ (ఉత్తరాఖండ్) కొంత భూమిని కొనుగోలు చేశారు. అప్పటికి సరాఫత్ అలీ మైనర్. నాటి నుంచీ ఆ భూమి సరాఫత్ అలీ కుటుంబం ఆధీనంలోనే ఉంది. భూమిని సరాఫత్ పూర్వీకులకు అమ్మిన కొందరు అభ్యంతరం చెప్పడంతో సేల్ డీడ్ జరిగినా మ్యూటేషన్ మాత్రం నిలిచిపోయింది. 1984లో వారు తమ అభ్యంతరాలను వెనక్కు తీసుకోవడంతో మ్యూటేషన్ కూడా పూర్తయ్యింది. అయితే, 1991లో ప్రభుత్వం భూమి ఏకీకరణ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ క్రమంలో తనను భూమిదారుగా గుర్తించాలని సరాఫత్ దరఖాస్తు చేసుకున్నారు. 1993లో కన్సాలిడేషన్ అధికారి సరాఫత్ హక్కులను గుర్తించారు. అయితే, సరాఫత్ భూమిపై కో టెన్యూర్ హక్కులున్న మరికొందరు అభ్యంతరం లేవనెత్తారు. దీంతో 1999లో కన్సాలిడేషన్ అధికారి సరాఫత్ కుటుంబానికి వ్యతిరేకంగా తీర్పు వెలువరించారు. యూపీ జమీందారీ భూములు రద్దు చట్టం ప్రకారం 1957 నాటి సేల్ డీడ్ చెల్లదన్నారు. అంతేకాకుండా నాటి సేల్ డీడ్‌పై సంతకం చేసిన సాక్షి వివరాల్లో స్పష్టత లేకపోవడంతో సరాఫత్ కుటుంబానికి వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. చివరకు హైకోర్టులో కూడా సరాఫత్ కుటుంబానికి చుక్కెదురైంది. ఈ కేసులో సుప్రీం కోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. సాక్షి వివరాల్లోని స్వల్ప లోపాల ఆధారంగా సేల్ డీల్ చెల్లదని చెప్పలేమని పేర్కొంది. సేల్ డీడ్ ఫోర్జరీ జరిగిందనే ఫిర్యాదు కూడా లేకపోవడాన్ని ఈ సందర్భంగా కోర్టు పేర్కొంది. జమీందారీ చట్టానికి 1981లో చేసిన సవరణలు 1957కు వర్తించవని కూడా పేర్కొంది. నాటి సేల్ డీడ్ చెల్లుతుందంటూ తీర్పు వెలువరించింది.

పర్యాటక రంగం పై గొడ్డలి పార్టీ విష ప్రచారం

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పర్యాటకుల ఆకాంక్షలకు అనుగుణంగా బీచ్ షాక్స్ పాలసీని తీసుకొచ్చాం, దీనిపై కూడా గొడ్డలి పార్టీ విష ప్రచారం చేస్తోంది. విశాఖపట్నం, సూర్యలంకలో బీచ్ షాక్స్ అభివృద్ధి చేసేందుకు జీఓ ఇచ్చాం. గోవా, ఇతర రాష్ట్రాల్లో బీచ్ షాక్స్ పాలసీ ఉంది. బీచ్‌ల్లో ఎలాంటి క్రిమినల్ యాక్టివిటీలు జరగకుండా భద్రత ఏర్పాటు చేస్తున్నామని, పర్యాటకులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

పర్యాటక రంగంలో రూ.19,400 కోట్ల పెట్టుబడులు

విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సమ్మిట్ ద్వారా పర్యాటక రంగంలో రూ. 19,400 కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించాం. ఈ పెట్టుబడుల ద్వారా 91,960 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు కల్పించేందుకు శ్రీకారం చుట్టాం. ఇప్పటివరకు 65 ప్రాజెక్టులకు డీపీఆర్‌లు అందగా, వాటిలో 18 ప్రాజెక్టులను ఇప్పటికే ఆమోదించి, స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ద్వారా అనుమతులు మంజూరు చేశాం. ఈ 18 ప్రాజెక్టులకు రూ.4,376 కోట్ల పెట్టుబడులతో పనులు జరుగుతున్నాయి.

పర్యాటకుల కోసం నూతన సౌకర్యాలు, ఫెస్టివల్స్:

ప్రతి కుటుంబం ఆహ్లాదంగా, ఆనందంగా పర్యాటక ప్రదేశాల్లో సేద తీరేలా పర్యాటక ప్రదేశాల్లో సరైన సౌకర్యాలు కల్పిస్తున్నాం. హోటళ్లు, ఇండస్ట్రీలు, రిసార్ట్‌లకే పరిమితం కాకుండా, పర్యాటక రంగ ఫెస్టివల్స్ కూడా నిర్వహిస్తున్నాం. వైజాగ్, అరకు, అనకాపల్లిలో 11 రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించాం. అమరావతిలో అవకాయ ఫెస్టివల్‌ను విజయవంతంగా నిర్వహించి ప్రజలకు ఆనందకరమైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేస్తున్నాం.

టూరిజం పాలసీతో పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకాలు:

రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసే లక్ష్యంతో నూతన పర్యాటక విధానం 2024-2029ని అమలు చేస్తున్నాం. ఈ విధానం ద్వారా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ, 21 రోజుల్లోనే పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానంలో పాలన సాగిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం సహకారంతో రూ.441 కోట్లతో అనేక పర్యాటక ప్రాజెక్టులను నిర్మిస్తున్నాం. సూర్యలంక, గండికోట, అన్నవరం, సింహాచలం, బొర్రా గుహలు, అఖండ గోదావరి వంటి ప్రాంతాల్లో నిధులు ఖర్చు చేస్తున్నాం. టెంపుల్ టూరిజం, బీచ్ టూరిజం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నాం. పర్యాటక రంగం అభివృద్ధికి హోటల్ రంగం కీలకమని, ఈ రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా పాలసీలను తీసుకొచ్చాం. 50 వేల గదుల నిర్మాణ లక్ష్యంలో 9,042 గదులు నిర్మాణ దశలో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశంలోనే అత్యుత్తమ పర్యాటక రాష్ట్రంగా నిలిపేందుకు టూరిజం శాఖ కృషి చేస్తోంది. ఏపీ టూరిజం ప్రపంచ స్థాయి గుర్తింపు పొందే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారు. పర్యాటక రంగంలో 20 శాతం వృద్ధి సాధించేలా ప్రణాళికలు రచించాం, డాల్ఫిన్ షోలు ఏర్పాటు, గండికోటకు యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు వచ్చేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. 150 అరకు కాఫీ స్టాళ్లు, ఎక్స్‌పీరియన్స్ సెంటర్ల తరహాలో ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం. కొండపల్లి, మంగళగిరి, కూచిపూడి, కడియం, చీరాల, బాపట్ల, అరకు సహా మొత్తం 14 చోట్ల ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం. అరకు, గండికోట సహా ఆరు ప్రాంతాల్లో 180 టెంట్లతో టెంట్ సిటీస్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నాం. కొత్తగా రోప్‌వేల ఏర్పాటుకు 10 ప్రాంతాలను గుర్తించాం. పర్యాటక రంగంలో చేస్తున్న అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డు కూడా వచ్చింది. 20 బీచ్‌లకు బ్లూ ఫ్లాగ్ గుర్తింపు వచ్చే విధంగా బీచ్‌లను అభివృద్ధి చేస్తున్నాం.

గొడ్డలి పార్టీ పాలనలో పర్యాటక రంగం కుదేలు

గొడ్డలి పార్టీ పాలనలో పర్యాటక రంగం పూర్తిగా విధ్వంసానికి గురైంది. ప్రజా వేదికను కూల్చివేసి, తన పాలన విధ్వంసకరంగా ఉంటుందని జగన్ చెప్పకనే చెప్పి... ఐదేళ్ల పాటు ప్రతి రంగాన్ని నిర్వీర్యం చేశారు. చంద్రబాబు గారు నిర్మించిన ప్రతి రంగాన్ని కూల్చడమే పనిగా పెట్టుకొని రాష్ట్రాభివృద్ధిని సర్వనాశనం చేశారు. రోజుకు రూ.2 లక్షల ఆదాయం వచ్చే రుషికొండ పర్యాటక కేంద్రాన్ని ధ్వంసం చేసి, తన సొంత విలాసాల కోసం రూ. 500 కోట్లతో ప్యాలెస్ నిర్మించుకున్నారు. రెండేళ్లయినా ఆ భవనాలు వినియోగించుకోలేకపోతున్నాం. రూ.28 వేల కోట్ల పెట్టుబడులు టూరిజం రంగంలో వస్తాయని, ఉద్యోగాలు వస్తాయని చెప్పిన జగన్ ఒక్క ఉద్యోగం కూడా పర్యాటక రంగంలో సృష్టించలేదు. టూరిజం కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశాడు. సొంత అనుచరులకు టూరిజం ఆస్తులను లీజులకు ఇచ్చి పెత్తనం చేశారు. గంజాయికి హబ్‌గా ఏపీని మార్చేసి, యువతని గంజాయికి బానిసలుగా చేసి అత్యాచారాలు, హత్యలు చేసేలా జగన్ తయారు చేశారు. గత ప్రభుత్వ పాలనలో ఏ బీచ్ అభివృద్ధి జరగలేదు, ఏ రిసార్ట్ తీసుకురాలేదు, ఏ పెట్టుబడిని టూరిజం రంగంలో తీసుకురాలేదు. ప్రజలు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉంది. సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి పర్యాటక రాష్ట్రంగా నిలిపేందుకు కృషి చేస్తున్నారు. గత ప్రభుత్వ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. రాష్ట్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి.

శ్రీశైలాన్ని సందర్శించిన రాష్ట్ర దేవదాయశాఖ మంత్రివర్యులు

రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను దర్శించుకునే భక్తులకు మరింత మెరుగైన సేవలు, సౌకర్యాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. భక్తుల సేవనే దైవసేవగా భావిస్తూ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి శ్రీశైలం చేరుకున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శనివారం ఉదయం భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ రాజగోపురం వద్ద దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, అర్చకులు, వేదపండితులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదాశీర్వచనం, శేషవస్త్రం, తీర్థప్రసాదాలు, స్వామి–అమ్మవార్ల చిత్రపటాన్ని మంత్రి ఆనం కు అందజేశారు. అనంతరం భక్తుల సౌకర్యాలపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. దర్శనాలకు వచ్చే ప్రతి భక్తుడికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా దర్శన ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణ, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, భక్తులు వేచి ఉండే ప్రదేశాల్లో అవసరమైన సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. రద్దీ సమయాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా హైదరాబాద్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి వచ్చిన పలువురు భక్తులతో మంత్రి స్వయంగా మాట్లాడి దేవస్థానం అందిస్తున్న సేవలపై వారి అభిప్రాయాలు, సూచనలను తెలుసుకున్నారు. భక్తుల అభిప్రాయాలను గౌరవించి, అవసరమైన మార్పులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్‌టీపీ) సమీపంలో ప్రతిపాదిత వాటర్ ఏరోడ్రమ్ టెర్మినల్ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన మంత్రి, ఆ ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో చర్చించారు. తరువాత సున్నిపెంటలో దేవస్థానం సిబ్బందికి నిర్మించిన వసతి గృహాలను పరిశీలించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ దాదాపు రూ.60 కోట్ల వ్యయంతో మూడు నమూనాల్లో 297 గృహాలను నిర్మించడం జరిగిందని తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సిబ్బంది నివాసానికి అనువైన అన్ని సౌకర్యాలు కల్పించే చర్యలు చేపట్టామని చెప్పారు. సుమారు రూ.10 కోట్ల అంచనా వ్యయంతో వసతి గృహాల సముదాయంలో అంతర్గత రహదారుల నిర్మాణం చేపడుతున్నామని, త్వరలోనే దేవస్థానం సిబ్బందిని సున్నిపెంటకు తరలించే ప్రక్రియ ప్రారంభిస్తామని వెల్లడించారు. సున్నిపెంట నుంచి శ్రీశైలం వరకు విధులకు వచ్చే సిబ్బందికి దేవస్థానం ఆధ్వర్యంలో తగిన సంఖ్యలో బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే నల్లమల అటవీ ప్రాంత పరిధిలోని శ్రీశైలం ఘాట్ రోడ్డులో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే శ్రీశైలానికి చేరుకునే భక్తులకు మరింత సౌకర్యవంతమైన, సురక్షితమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. భక్తుల విశ్వాసానికి తగిన సేవలు అందించడం, ఆలయాల అభివృద్ధిని మరింత వేగవంతం చేయడం, ప్రతి యాత్రికుడికీ సంతృప్తికరమైన దర్శనానుభూతి కల్పించడం ప్రభుత్వ సంకల్పం. భక్తుల సేవలో ఎలాంటి రాజీ ఉండదు అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో దేవదాయశాఖ అదనపు కమిషనరు ఎస్. ఎస్. చంద్రశేఖర ఆజాద్, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, సంబంధిత ఇంజనీర్ అధికారులు పాల్గొన్నారు

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం
Editor : SAGINALA RAVI KUMAR
తెలుగు దిన పత్రిక

రైతాంగ సమస్యల పై జూన్ 30న విజయవాడలో మహా ధర్నా

- ఆర్ఎస్ కే లో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి
- నకిలీ విత్తనాల పై చర్యలు తీసుకోండి.
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. రమేష్ బాబు
- రాష్ట్రంలో రైతాంగ సమస్యలు పట్టించుకోని కూటమి

జూపాడుబంగ్లా జూన్ 27 వార్త సాక్ష్యం

ప్రభుత్వానికి వ్యతిరేకంగా తక్షణమే రైతు రుణమాఫీ చేపట్టాలని కౌలు రైతులకు సబ్సిడీ రుణాలు అందించాలని కోరుతూ సిపిఐ,ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30న చేపట్టే చలో అమరావతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు పిలుపునిచ్చారు.శనివారం తంగడంచ గ్రామంలో రైతులతో కలిసి మాట్లాడారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ ప్రారంభమైన రైతులకు సబ్సిడీ ఎరువులు విత్తనాలు ప్రభుత్వం అందించడంలో విఫలం చెందిందని, ఆర్ ఎస్ కే కేంద్రాల్లో ఇంతవరకు విత్తనాల జాడ లేదన్నారు. ఫిర్యాదునుగా భావించిన దుకాణదారులు నందికొట్కూరులో నకిలీ విత్తనాలకు అడ్డాగా దానర్జనే ద్యేయం గా అధికరేట్లకు సిడ్స్,ఫర్టిలైజర్స్, ఫెర్టిలైజర్స్ విక్రయిస్తున్నారని అరికట్టడంలో అధికార యంత్రాంగం విఫలం చెందిందన్నారు. .రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేవన్నారు..

తెలంగాణ తరహాలో ఆంధ్రప్రదేశ్లో రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలన్నారు. పూచికత్తు లేకుండా కౌలు రైతుకు రెండు లక్షల ఋణం అందించాలన్నారు. రైతుకు సబ్సిడీ పరికరాలు అందించాలన్నారు.. రైతులను తక్షణమే ఆదుకోవాలని నష్టపోయిన తర్వాత ప్రభుత్వం స్పందించడం చాలా దారుణం అన్నారు రైతంగా సమస్యల పరిష్కారానికి నెల 30న చేపట్టే చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు అలాం, నాగేంద్ర,రాజు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ వ్యాఖ్యలను ఎమ్మెల్సీ ఇసాక్ బాష తీవ్రంగా ఖండించారు

నంద్యాల జూన్ 27 వార్త సాక్ష్యం

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరమైనవని, రాజకీయ హుందాతనానికి పూర్తిగా విరుద్ధమైనవని శనివారం నంద్యాల ఎమ్మెల్సీ ఇసాక్ బాష అన్నారు. ఒక శాసనసభ్యుడు లక్షలాది మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధి అని, అలాంటి పదవిలో ఉన్న వ్యక్తి తన మాటల్లో సంయమనం, హుందాతనం పాటించడం కనీస బాధ్యత అని పేర్కొన్నారు. వ్యక్తిగత దూషణలు, అసభ్యకర వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలను దిగజార్చడమేనని అన్నారు. పంతం నానాజీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ నంద్యాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. అక్కడ ఎస్ఐ కృష్ణారెడ్డికి నానాజీ అనుచిత వ్యాఖ్యలపై అధికారికంగా ఫిర్యాదు పత్రాలను అందజేశారు. ప్రజల తీర్పుతో వచ్చిన అధికారాన్ని వ్యక్తిగత దూషణలకు వినియోగించడం సరికాదని, అధికారాలు శాశ్వతం కావని ప్రతి ప్రజాప్రతినిధి గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రజలు ప్రతి మాటను, ప్రతి చర్యను నిశితంగా గమనిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు, నాయకులపై అనవసరంగా కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. పంతం నానాజీ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా పోలీసులకు ఫిర్యాదులు అందజేస్తున్నామని, న్యాయవ్యవస్థపై, రాజ్యాంగ సంస్థలపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని తెలిపారు. ఈ వ్యవహారంపై చట్టప్రకారం విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ రత్నబాబు చౌదరి, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ శశికళ రెడ్డి, వైసిపి రాష్ట్ర స్పోక్ పర్సన్ రవికుమార్,స్టేట్ ఎస్టి సెల్ సెక్రెటరీ ఆంజనేయులు, రాష్ట్ర ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్, వైసిపి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామ సుబ్బయ్య, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైసీపీ జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, జిల్లా వైసీపీ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ,వైసీపీ జిల్లా సెక్రెటరీ దేవనగర్ భాష, వైసిపి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టీవి రమణ వైసిపి అసెంబ్లీ లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, వైసిపి నంద్యాల అసెంబ్లీ ఎస్టి సెల్ అధ్యక్షుడు రామచంద్రుడు, వైసిపి నాయకులు సాయిరాం రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు చింత శ్రీనివాసులు, మేస చంద్ర శేఖర్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు

రోడ్డు పై మురుగు నీరు పారబోస్తున్న పానీపూరి, చికెన్ పకోడా సెంటర్లు

- ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందులు.. చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

ఆత్మకూరు జూన్ 27 వార్త సాక్ష్యం

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో పానీపూరి చికెన్ పకోడా విక్రయ కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్య వైఖరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. పట్టణంలోని ప్రధాన రహదారులపై రాత్రి సమయంలో పానీపూరి నీరు చికెన్ పకోడాల తయారీకి ఉపయోగించిన పాత్రలు బకెట్లను శుభ్రం చేసిన మురుగు నీటిని నేరుగా రోడ్డుపై పారబోస్తున్న ఘటనలు తరచూ కనిపిస్తున్నాయి.ప్రత్యేకించి రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు ప్రయాణిస్తున్న సమయంలోనే ఈ మురుగు నీటిని రహదారిపై వేయడం వల్ల వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. దుర్వాసనతో కూడిన ఈ నీరు వాహనదారుల కళ్లలో పడటంతో పాటు రోడ్డు జారుడుగా మారి ప్రమాదాలకు దారితీసే పరిస్థితులు నెలకొంటున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా రహదారులపై మురుగు నీటిని పారబోస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజారోగ్యం

ప్రజల భద్రతకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తున్న పానీపూరి చికెన్ పకోడా సెంటర్ల నిర్వాహకులపై మున్సిపల్ అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ప్రజలకు అసౌకర్యంగా మారిన ఈ విషయంపై ఆత్మకూరు మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం.

ఆత్మకూరు డిపో బస్ లు జూపాడు బంగ్లా లో ఆపాలి

- సీపీఐ జండాలతో విద్యార్థుల రాస్తారోకో

జూపాడుబంగ్లా జూన్ 27 వార్త సాక్ష్యం

ఆత్మకూరు డిపో నుండి కర్నూలు వెళ్లే ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్,పలెవెలుగు బస్సులు జూపాడుబంగ్లా మండలంలో ఆపడం లేదని దీనివల్ల విద్యార్థులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే బస్సు ఆపాలని కోరుతూ విద్యార్థులు సిపిఐ జండాలతో కేజీ రోడ్డు పై ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా మద్దతుగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు, మండల కార్యదర్శి మాగబుల్ బాషా లు పాల్గొని బస్సు నిలుపుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐ జిల్లా నాయకుడు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాలయాలకు నిలయం గా ఉన్న జూపాడుబంగ్లా మండల కేంద్రంలో ఒకపక్క అధికారులు కర్నూల్ నుండి మండల కేంద్రానికి చేరుకుంటారని, చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు కూడా వేచి వేచి బస్సుల కోసం రాత్రివేళ అయినా కూడా బస్సులు ఆపక పోవడం తో విద్యార్థులకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు.బస్ పాస్ లు చెల్లెస్తున్న నిర్లక్ష్యం తగదన్నారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్లు నిర్లక్ష్యం చేస్తున్నారని ఏదైనా ఉంటే డిఎం తో మాట్లాడుకోండి అంటూ మాకు 59 మంది మాత్రమే ఎక్కించుకునే అర్హత ఉంది మిగతా వారిని ఎక్కించుకోలేని పరిస్థితి ఉంది ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత వహించలేమని చెబుతున్నారని

దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నరు. తక్షణమే సర్వీస్కు అధికంగా నడపాలన్నారు. విద్యార్థి బస్సులు నందికొట్కూరు డిపో నుండి జూపాడు బంగ్లా చుట్టుపక్కల గ్రామాలకు నడపాలన్నారు.. అనేక సార్లు ఆందోళన చేసిన నందికొట్కూరు ఆత్మకూరు డిపో మేనేజర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని నిర్లక్ష్యం చేస్తే డిపో ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం దేవస్థానానికి పి.ఓ.ఎస్. మిషన్లు విరాళం

శ్రీశైలం జూన్ 27 వార్త సాక్ష్యం

యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, శ్రీశైలం శాఖ వారు 50 పి.ఓ.ఎస్. మిషన్లను విరాళంగా శనివారం సమర్పించారు. ఈ మేరకు సదరు మిషన్లను కార్యాలయ భవనములో బ్యాంకు అధికారులు కార్య నిర్వహణాధికారి యం. శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా కార్య నిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ మిషన్ల వినియోగం ద్వారా భక్తులు ఆయా కౌంటర్లలో డిజిటల్ చెల్లింపులు చేయుటకు వీలు కలుగుతుందన్నారు. భక్తులు ఫోన్ పే, గూగుల్ పే, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డులు ఉపయోగించి డిజిటల్ చెల్లింపులు చేయవచ్చునని అన్నారు. ఈ మిషన్లను టోల్‌గేట్, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం, ప్రసాదాల కౌంటర్లు మొదలైనచోట్ల వినియోగించడం జరుగుతుందన్నారు. భక్తుల సౌకర్యార్థం బ్యాంకు అధికారులు ఈ మిషన్లు అందజేయడం ఎంతో సంతోషదాయకమన్నారు.ఈ సందర్భంగా బ్యాంకు అధికారులకు కార్యనిర్వహణాధికారి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో తిరుపతి జోనల్ హెడ్ జనరల్ మేనేజర్ శ్రీనివాసకుమార్, కర్నూలు రీజినల్ హెడ్ మరియు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డి. అనిల్ కుమార్ స్థానిక బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బైర్లూటి ప్రాథమిక వైద్యశాఖ ఆధ్వర్యంలో..పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయండి.

ఆత్మకూరు జూన్ 27 వార్త సాక్ష్యం

నేడు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జరిగే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమని విజయవంతం చేయాలని బైర్లూటి ప్రాథమిక వైద్య అధికారులు డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ హర్ష లు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని పలు గ్రామీణ ప్రాంతాలు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఏఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వైద్యాధికరులు డా.పవన్ కుమార్, డాక్టర్ హర్షలు మాట్లాడుతూ.. 0నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సమీపంలోని పోలియో బూత్‌కు పిల్లలను తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని తెలియజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు, గ్రామీణ ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కొట్టాల చెరువు చెంచుగూడెంలో పల్స్ పోలియో ర్యాలీ.

ఆత్మకూరు జూన్ 27 వార్త సాక్ష్యం

దమండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల, కొట్టాల చెరువు గ్రామంలో శనివారం కొట్టాల చెరువు ప్రాథమిక ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు,పాఠశాల సిబ్బంది మరియు ప్రైమరీ హెల్త్ సెంటర్ ,కొట్టాల చెరువు హెల్త్ సూపర్ వైజర్లు, హెల్త్ అసిస్టెంట్ లు ,ఆశా వర్కర్ లు నేడు నిర్వహించబోయే పల్స్ పోలియోపై ర్యాలీ నిర్వహించారు.. వీధుల వెంట వెళుతూ ప్రజలకు అవగాహన కల్పించారు.. ఐదేళ్లలోపు పిల్లలందరూ పోలియో చుక్కలు వేయించుకోవాలని, అంగవైకల్యాన్ని నిర్మూలించాలని హెల్త్ సూపర్వైజర్లు పిలుపునిచ్చారు.. నిండు జీవితానికి రెండు చుక్కలు అంటూ నినాదంతో ఐదేళ్ల లోపు బాల బాలికలకుప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో హెల్త్ ఎడ్యుకేటర్ ధనలక్ష్మీ, సూపర్వైజర్లు సరోజా,శ్రీనివాసులు, మౌనిక సమ్మక్క ,ప్రధానోపాధ్యాయులు వై.వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు శ్రీనివాసులు, నరేష్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం
Editor : SAGINALA RAVI KUMAR
తెలుగు దిన పత్రిక

ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

-బీ.ఎల్.వో.ల ఇంటింటి ఫారాల పంపిణీని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత

జూన్ 27 వార్త సాక్ష్యం:

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అధికారులను ఆదేశించారు. మేడిపెల్లి మండలంలో బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. బీఎల్ఓలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, సంబంధిత సిబ్బంది, బీఎల్ఓలు మరియు తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ గ్రంథాలయానికి మహర్దశ

-గ్రంథాలయ స్థలాన్ని సందర్శించిన చైర్మన్ ఖాదర్ బాబా

జూన్ 27 వార్త సాక్ష్యం

ఖమ్మం జిల్లా ముదిగొండ మండల కేంద్రంలో గ్రంథాలయానికి మహర్దశ పట్టుకుంది. తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు సహకారంతో పాత గ్రంథాలయ స్థానంలో నూతన గ్రంథాలయం నిర్మాణానికి నిధులు మంజూరైయినాయి. ప్రభుత్వం నుంచి రెండు కుంటల స్థలం గ్రంథాలయానికి అందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో నూతన గ్రంథాలయం రూపొందించుకుంటుంది. ఖమ్మం జిల్లాలో పలు గ్రంథాలయాల ను సందర్శించి గ్రంథాలయాల అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో గ్రంథాలయాలు అభివృద్ధి జరగనున్నది. ఈ సందర్భంగా ముదిగొండ గ్రంథాలయానికి కేటాయించిన స్థలాన్ని నిన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా శనివారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జే భాస్కరరావు సుమలత శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

జూలై 5లోగా దరఖాస్తు చేసుకోండి రైతు భరోసా కింద ఎకరానికి రూ.6,000 ఆర్థిక సాయం పొందండి

-జిల్లా కలెక్టర్ రాజర్షి షా

జూన్ 27 వార్త సాక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతు భరోసా పథకం కింద వానాకాలం సీజన్‌కు సంబంధించిన ఆర్థిక సహాయాన్ని జూలై 30న విడుదల చేయనున్న నేపథ్యంలో, అర్హులైన కొత్త పట్టాదారులందరూ తప్పనిసరిగా జూలై 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో కోరారు.జూన్ 15,2026 నాటికి కొత్తగా వ్యవసాయ భూములు కొనుగోలు చేసి పట్టాదారు పాస్ పుస్తకం పిపిబీ పొందిన రైతులు రైతు భరోసా పథకానికి అర్హులని తెలిపారు. అర్హులైన రైతులు తమ గ్రామానికి సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారి ఏ ఈ ఓ లేదా సంబంధిత మండల వ్యవసాయ అధికారి ఎమ్ ఎ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని సూచించారు.దరఖాస్తుతో పాటు పట్టాదారు పాస్‌పుస్తకం పి పి బి ఆధార్ కార్డు, ఆధార్‌తో అనుసంధానమైన బ్యాంకు పాస్‌బుక్, మొబైల్ నంబర్ సమర్పించాలని తెలిపారు. పట్టాదారు పాస్‌పుస్తకం అందుబాటులో లేకపోతే ఆన్‌లైన్ 1-బి ప్రతిని జతచేయవచ్చని పేర్కొన్నారు.అర్హత కలిగిన ప్రతి కొత్త పట్టాదారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గడువులోగా దరఖాస్తు చేసుకుంటే,వానాకాలం రైతు భరోసా కింద ఎకరానికి రూ.6,000 చొప్పున ఆర్థిక సాయం పొందే అవకాశం ఉంటుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పట్టణంలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు చూపించాలి :సిపిఎం

ఆత్మకూరు జూన్ 27 వార్త సాక్ష్యం

పట్టణంలో దరఖాస్తు చేసిన అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు చూపించాలని, పక్కా గృహాలు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని అర్హులైన వారికి పెన్షన్స్ ఇవ్వాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు డి. రామ్ నాయక్,సద్దాం హుస్సేన్, నాయకులు బీఎస్ వలి లు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని అర్హులైన పేదలందరికీ స్థలాలు ఇవ్వాలని , పెన్షన్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మూడోరోజు పట్టణంలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్ర వడ్డమాపురం వస్తాలో ప్రారంభమై తోటగిరి వాకటిపేట రాజా వీధి ఏబీఎన్ పాలెం ఎస్ పి జి పాలెం గొల్లపేట వడ్లపేట నీలి తొట్లు కొత్తపేట మీదుగా నంద్యాల రన్నింగ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యక్తికి అర్జీదారునికి ఇళ్ల స్థలాలు చూపించి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇసుక, ఇనుము, సిమెంట్, ధరలు పెరగడం వలనఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని పేద మధ్యతరగతి కుటుంబాలు చిన్నచిన్న గదిలో నివాసం ఉంటూ ఇబ్బందులకు గురవుతున్నారు. కూటమి ప్రభుత్వం క్యాబినెట్లో ఇంటి స్థలాల పంపిణీ చేయడానికి అంగీకారం తెలిపింది అన్నారు. తక్షణమే ఇంటి స్థలాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి సర్వే చేయాలని అర్హుల జాబితాను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే పట్టణంలో 2001 2003లో దుద్యాల రోడ్డు, చక్రం హోటల్ వెనుక, మైనార్టీ కాలనీలో పట్టాలు వచ్చి నేటికీ

స్థలాలు రానివారు అనేక మంది ఉన్నారని వారికి కూడా ఇళ్లస్థలాలు ఇవ్వాలని, జగనన్న కాలనీలలో ఇళ్ల స్థలాలు వచ్చి హైవేలో స్థలాలు కోల్పోయిన వారికి నేటికి స్థలాలు చూపించలేదని వారికి స్థలాలు చూపించాలని, ప్రభుత్వ స్థలాల్లో అనేక సంవత్సరాల నుంచి కాపురం ఉంటున్న పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 10 సంవత్సరాల పరిష్కారానికి జూలై 2న మున్సిపల్ కార్యాలయం ముందు జరుగు ధర్నాలో పట్టణ ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు వీరన్న నాయకులు తుమ్మలూరుశివ కుమార్,నూర్,మహమ్మద్,చిన్న అంబయ్య, ప్రతాప్,, పరమేష్,వెంకటేశ్వర్లు, మహేష్, దర్గయ్య,సుబ్బయ్య,శేషన్న,చిన్న లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల విద్యార్థినీలకు మహిళల రక్షణకు భరోసా...

- శక్తీ యాప్ పై అవగాహన హెడ్ కానిస్టేబుల్ నూర్ మహమ్మద్

ఆత్మకూరు జూన్ 27 వార్త సాక్ష్యం

పోలీస్ సబ్ డివిజన్లో శక్తి టీం ఆధ్వర్యంలో పట్టణంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరన్ ఐపీఎస్, ఆత్మకూరు డి.ఎస్.పి రామాంజి నాయక్ ఆదేశాలతో ఆత్మకూరు శక్తీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ షేక్ నూర్ అహమ్మద్ సుప్రియ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విద్యాసాగర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణ, అధ్యాపకుల సహకారంతో " శక్తీ యాప్ " పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థినిలకు మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన " శక్తి యాప్ " గురించి శక్తి యాప్ వాట్సాప్ నంబర్ 7993485111 గురించి తెలుపుతూ, మహిళల రక్షణకై ఏర్పాటు చేసిన పోక్సో చట్టం గురించి బాల్యవివాహాలు, చిన్న పిల్లలపై నేరాలు జరగకుండా ఆపుటకు 1098 ఫిర్యాదు చేయవలెనని, 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయకూడదని అట్లా ఎవరయినా చేస్తునట్లయితే 112 కు గానీ, 1098 కి ఫోన్ చేసి చెప్పాలని తెలుపుతూ..ఉమన్ వెల్ఫేర్ 181, ఎమర్జెన్సీ కాల్ 112, 100 కి ఫోన్ చేయవలెనని, సైబర్ క్రైమ్ జరిగినచో టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేయవలెనని, ఫేక్ కాల్స్, ఏపీకే ఫైల్స్ లాంటివి ఏదన్నా మీ వాట్స్ అప్ లో పంపితే వాటిని ఓపెన్ చేయొద్దు అని తెలుపుతూ వాటి ద్వారా వారికీ జేరిగే ఆర్థిక నష్టాలను గురించి తెలిపి,వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగిందన్నారు విద్యార్థినిలు

అందరు వారి యొక్క ఆండ్రాయిడ్ మొబైల్స్ ద్వారా శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకొని, ఆపద సమయం లో ఎలా ఉపయోగించుకోవాలో తెలుపుతూ అవగాహన కల్పించడం జరిగిందన్నారు అదేవిధంగా మీ ఇంట్లోని ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలు నడిపేటప్పుడు ఖచ్చితంగా తలకు హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేసే లాగా చెప్పమని చెప్తూ ఏదైనా అనుకోకుండా యాక్సిడెంట్లు జరిగితే తలకు దెబ్బలు తగలడం వల్లనే నూటికి 90 శాతం మంది చనిపోవడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు కచ్చితంగా తలకు హెల్మెట్ ధరించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు అదేవిధంగా వాహనాలు నడిపేటప్పుడు మద్యం తాగి వాహనాలు నడపవద్దని తెలుపుతూ అట్లా తాగి వాహనాలు నడిపితే 10 వేల రూపాయలు ఫైన్ లేదా జైలు శిక్ష ను కోర్టు విధిస్తదని తెలియజేశారు.

పట్టుబడిన / సీజ్ చేసిన 687 కిలోల గంజాయిని దహనం

జూన్ 27 వార్త సాక్ష్యం



మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన సుమారు 3 కోట్ల 43 లక్షల విలువ చేసే 687.409 కిలోల ఎండు గంజాయిని కోర్టు ఆదేశాల మేరకు శాస్త్రీయ పద్ధతిలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ, సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు శనివారం తల్లాడ మండలం గోపాల్‌పేటలోని ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ లిమిటెడ్‌లో దహనం చేశారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 29 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిబంధనలు అనుగుణంగా ఈ దహనం జరిగిందని టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఏసీపీ మాట్లాడుతూ.. జిల్లాలో గంజాయి సాగు చేసినా, అక్రమంగా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని స్పష్టం చేశారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాలను ప్రయోగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సి ఐ సర్వయ్య, ఇన్స్పెక్టర్ మోహన్ బాబు పాల్గొన్నారు.

బాలానగర్ లో హైడ్రా భారీ ఆపరేషన్

-పోలీస్ బందోబస్తు మధ్య భారీ ఆపరేషన్

-మార్కెట్లో దీని విలువ 750 కోట్ల రూపాయలు

జూన్ 27 వార్త సాక్ష్యం

బాలానగర్ మండలం హస్మత్ పేటలో శనివారం హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. దాదాపు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. మార్కెట్లో దీని విలువ 750 కోట్ల రూపాయలవరకు ఉంటుందని అంచనా వేశారు. హస్మత్ పేట సర్వే నంబర్ 01 లో మొత్తం 108 ఎకరాలుండగా ఇప్పటికే 98 ఎకరాలు కబ్జాకు గురయింది. అక్కడ ఇళ్ళ నిర్మాణాలు జరిగిపోయాయి. ఇప్పటికే నివాసాలు ఉంటున్న ఇళ్ల జోలికి వెళ్లకుండా హైడ్రా ఆపరేషన్ చేపట్టింది. కబ్జాదారులు ఆక్రమణలకు పాల్పడకుండా మిగిలిన 10 ఎకరాలలో కూడా ప్రీకాస్ట్ కాంపౌండ్లు నిర్మించి తాత్కాలిక షెడ్లూ వేశారు. కబ్జాదారులు వారి సొంత మనుషులను పెట్టి కాపలా కాపిస్తున్నారు. ప్రీకాస్ట్ వాల్స్ తో పాటు తాత్కాలికంగా వేసిన షెడ్డులను హైడ్రా తొలగిస్తుంది. రెవెన్యూ అధికారుల లేఖ మేరకు అక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపింది. రెవెన్యూ అధికారుల సమక్షంలో పోలీస్ బందోబస్తు మధ్య భారీ ఆపరేషన్ చేపట్టింది.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం
Editor : SAGINALA RAVI KUMAR
తెలుగు దిన పత్రిక

తిమ్మాపూర్ సర్కిల్ కార్యాలయంలో వార్షిక తనిఖీలు

జూన్ 27 వార్త సాక్ష్యం

పోలీస్ శాఖలో పరిపాలనా దక్షత, పారదర్శకతను పెంపొందించే భాగంలో భాగంగా శనివారంనాడు తిమ్మాపూర్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో వార్షిక తనిఖీలను సీపీ గౌష్ ఆలం నిర్వహించారు. ఈ సమగ్ర సమీక్షలో కార్యాలయ రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, ప్రజల ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియల సామర్థ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు.తనిఖీల్లో భాగంగా కార్యాలయ ప్రాంగణంలోని అంతర్గత, బాహ్య పరిసరాల పరిశుభ్రతను సీపీ నిశితంగా పరిశీలించారు. కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరిధిలోని స్టేషన్ రికార్డులు, పెండింగ్లో ఉన్న క్రిమినల్ కేసులు మరియు వాటి దర్యాప్తు పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించారు.తిమ్మాపూర్ సర్కిల్ పరిధిలోకి వచ్చే మూడు పోలీస్ స్టేషన్లయిన తిమ్మాపూర్, ఎల్.ఎమ్.డి కాలనీ, చిగురుమామిడిల పనితీరుపై సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించిన సీపీ శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, మరియు స్థానిక సమస్యల పరిష్కారంపై చర్చించారు. ప్రస్తుతం సర్కిల్ పరిధిలోని అన్ని రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉందని, కేసుల దర్యాప్తు పురోగతి సంతృప్తికరంగా ఉందని సీపీ పేర్కొన్నారు. సుమారు నెల రోజుల క్రితమే బాధ్యతలు స్వీకరించిన కొత్త సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్, అప్పుడే సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటుండటాన్ని ఈ సందర్భంగా అభినందించారు. మరింత సమర్థవంతమైన, ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ వ్యవస్థను అందించేందుకు రాష్ట్ర డి.జి.పి జారీ చేసిన ఆదేశాలను ఈ తనిఖీల్లో భాగంగా చర్చించామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తూ, గ్రామాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు సీపీ జారీచేశారు.

మొత్తంగా తిమ్మాపూర్ సర్కిల్ కార్యాలయ పనితీరు మరియు సన్నద్ధత ప్రశంసనీయంగా ఉందని సీపీ సంతృప్తి వ్యక్తం చేస్తూ స్థానిక అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్, ఎస్సైలు అన్వర్, గన్నేరువరం ఎస్సై నరేందర్ రెడ్డి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాం

-నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

జూన్ 27 వార్త సాక్ష్యం

రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి, రోడ్లపైకి వర్షపు నీరు చేరకుండా ఉండేందుకు అధికారులతో కలిసి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.డ్రైనేజీల పూడికతీత పనులను పరిశీలించిన సందర్భంగా సిల్ట్ కంటే భారీగా ప్లాస్టిక్ వ్యర్థాలు బయటపడుతున్నాయని మేయర్ ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలో ఇంటింటికీ 'స్వచ్ఛ ఆటోలు' ద్వారా చెత్త సేకరణ జరుగుతున్నప్పటికీ, కొందరు నిర్లక్ష్యంగా ప్లాస్టిక్ కవర్లు, చెత్తను డ్రైనేజీల్లో వేయడం వల్ల మురుగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి, ప్రజారోగ్యానికి హానికరమని, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు కూడా ఇది ఒక కారణంగా మారే ప్రమాదం ఉందని అన్నారు. అందువల్ల నగర ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, "ప్లాస్టిక్ రహిత కరీంనగర్" లక్ష్య సాధనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.చెత్త సేకరణలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే స్థానిక కార్పొరేటర్ల దృష్టికి తీసుకువస్తే వెంటనే స్వచ్ఛ ఆటోలను పంపించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. నగర పరిశుభ్రతను కాపాడేందుకు రోడ్లపై, డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు లేదా ఇతర చెత్తను వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని నగర ప్రజలకు మేయర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తో పాటు స్థానిక కార్పొరేటర్ బండారి వేణు, మాజీ కార్పొరేటర్ జితేందర్, సాదవేని శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రగతికి ప్రశంసల ముద్ర

-జిల్లా పనితీరును అభినందించిన అధికారి శైలజా రామయ్యర్.

జూన్ 27 వార్త సాక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పాలనను ప్రజలకు మరింత చేరువ చేసిందని జిల్లా ప్రత్యేక అధికారి, దేవాదాయ శాఖ, పర్యావరణ, అటవీ శాస్త్ర--సాంకేతిక శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ అన్నారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో వివిధ శాఖలు చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, భవిష్యత్ కార్యాచరణపై జిల్లా యంత్రాంగం రూపొందించిన పవర్పాయింట్ ప్రజెంటేషన్ను శైలజా రామయ్యర్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా శైలజా రామయ్యర్ మాట్లాడుతూ ప్రతి శాఖ భవిష్యత్ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని, 99 రోజుల కార్యక్రమంలో సాధించిన ఫలితాలను డాక్యుమెంటరీ రూపంలో నమోదు చేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతి, డీ-అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం నిర్వహణ, రోడ్డు భద్రతలో భాగంగా సీపీఆర్ శిక్షణ, అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య సేవలు తదితర రంగాల్లో జిల్లా సాధించిన పురోగతిని ఆమె అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతంగా అమలు చేసిన జిల్లా యంత్రాంగాన్ని ప్రశంసించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఆర్ఓ జయశ్రీ, సీపీఓ శ్రీనివాసాచారి, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

ఆపరేషన్ సింధూర్‌లో అమరులైన ఆరుగురు వీర జవాన్ల వివరాలు వెల్లడించిన కేంద్రం

జూన్ 27 వార్త సాక్ష్యం

పాకిస్థాన్ దాడులకు ప్రతిస్పందనగా భారత ప్రభుత్వం గత ఏడాది చేపట్టిన ఆపరేషన్ సింధూర్ సందర్భంగా అమరులైన ఆరుగురు సైనికుల వివరాలను కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా అధికారికంగా వెల్లడించింది. శుక్రవారం ఈ వివరాలను జాతీయ యుద్ధ స్మారక వెబ్‌సైట్‌లోని గౌరవ పట్టికలో ప్రచురించడంతో పాటు, న్యూఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక చిహ్నం 3డీ గోడపై కూడా వారి పేర్లను శాశ్వతంగా పొందుపరిచింది.అమర వీరుల్లో భారత సైన్యానికి చెందిన ఐదుగురు,భారత వైమానిక దళానికి చెందిన ఒకరు ఉన్నారు. వీరిలో సుబేదార్ మేజర్ పవన్ కుమార్,రైఫిల్‌మ్యాన్ సునీల్ కుమార్,లాన్స్ నాయక్ దినేశ్ కుమార్,హవల్దార్ సునీల్ కుమార్ సింగ్,వైమానిక సాంకేతిక నిపుణుడు మూడ్ మురళీ నాయక్, భారత వైమానిక దళానికి చెందిన సార్జెంట్ సురేంద్ర కుమార్ ఉన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన ఈ వీర జవాన్ల సేవలను దేశం ఎప్పటికీ మరవదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.వారి త్యాగం భారత సైనికుల ధైర్యసాహసాలకు చిరస్మరణీయ చిహ్నంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.

శని త్రయోదశి వేళ భీమేశ్వరుడిని దర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

జూన్ 27 వార్త సాక్ష్యం

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఆలయానికి విచ్చేసిన ప్రభుత్వ విప్‌కు అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు.శని త్రయోదశి సందర్భంగా ఆలయంలోని నవగ్రహ మండపంలో శనీశ్వర స్వామివారికి నువ్వుల నూనెతో తైలాభిషేకం నిర్వహించారు. నల్ల వస్త్రం సమర్పించి, నవధాన్యాలతో ప్రత్యేక అర్చనలు చేశారు. శని దోష నివారణ కోసం విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు స్వామివారి తీర్థప్రసాదం, శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం అందించి వేదాశీర్వచనాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, ఏఈఓలు జి. శ్రావణ్ కుమార్, జి. అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, నూగూరి నరేందర్, ఆలయ ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో పులుల లెక్కింపు విజయవంతం

జూన్ 27 వార్త సాక్ష్యం

నాగర్‌కర్నూల్:జిల్లా పరిధిలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో అఖిల భారత పులుల లెక్కింపు (ఏఐటిఈ -2026) విజయవంతంగా పూర్తయింది.2025 నవంబర్ నుంచి 2026 జూన్ వరకు ఎనిమిది నెలల పాటు ఈ సర్వేను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించారు.మొత్తం 2,611 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో రిజర్వ్‌ను 2 చదరపు కిలోమీటర్ల గ్రిడ్లుగా విభజించి సర్వే చేపట్టారు.ఇందుకోసం 1,120 ప్రాంతాల్లో 2,240 కెమెరా ట్రాపులను ఏర్పాటు చేశారు. నాలుగు బ్లాకులుగా విభజించి ప్రతి బ్లాక్‌లో 30 రోజుల పాటు కెమెరా ట్రాప్ సర్వే నిర్వహించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో ప్రస్తుతం మొత్తం 42 పెద్ద పులులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. వీటిలో 18 ఆడ పులులు,14 మగ పులులు,అలాగే 2 ఉప-వయోజన పులులు,8 పులి పిల్లలు నమోదయ్యాయి.పులి పిల్లల నమోదు విజయవంతమైన సంతానోత్పత్తికి సంకేతమని అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు.ఈ సర్వేను ఎన్‌టీసీఏ (నేషనల్ టైగర్ కన్సర్వేషన్ అథారిటీ) మార్గదర్శకాల ప్రకారం శాస్త్రీయంగా నిర్వహించారు. ఫీల్డ్ డైరెక్టర్ డా.సునీల్ ఎస్.హిరేమత్, డీఎఫ్ఓ రేవంత్ చంద్ర పర్యవేక్షణలో అటవీ అధికారులు, ఫీల్డ్ సిబ్బంది,జీవశాస్త్ర నిపుణులు, హైటికస్ బృందం కలిసి సర్వేను విజయవంతం చేశారు.ఈ లెక్కింపు ద్వారా పులుల సంఖ్య,వాటి వ్యాప్తి, ఆహార జంతువుల లభ్యత, నివాస ప్రాంతాల పరిస్థితులపై కీలక సమాచారం సేకరించబడింది. నల్లమల అడవులు పులులకు ఆరోగ్యకరమైన,అనుకూలమైన నివాస ప్రాంతంగా మరోసారి ఈ సర్వే నిర్ధారించింది.పులుల సంరక్షణతో పాటు శాస్త్రీయ వన్యప్రాణి పర్యవేక్షణలో ఈ సర్వే కీలక మైలురాయిగా నిలిచిందని అధికారులు తెలిపారు.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం
Editor : SAGINALA RAVI KUMAR
తెలుగు దిన పత్రిక

18 వేల అడుగుల ఎత్తులో స్కైడైవింగ్ చేసిన భారతీయ తాత

-ధైర్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన వైనం

జూన్ 27 వార్త సాక్ష్యం

వయసు అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమేనని మరోసారి నిరూపించారు ఆస్ట్రేలియాలో నివసిస్తున్న ఓ భారతీయ వృద్ధుడు. సాధారణంగా 18 వేల అడుగుల ఎత్తు నుంచి స్కైడైవింగ్ చేయాలంటే యువకులే వెనుకడుగు వేస్తారు. కానీ,ఈ తాత మాత్రం అపారమైన ఆత్మవిశ్వాసంతో ఆ సాహసాన్ని విజయవంతంగా పూర్తి చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట్లో వైరల్ గా మారింది.ఈ సందర్భంగా స్కైడైవింగ్‌కు ముందు ఆయన మనవడు “మీకు భయంగా ఉందా?” అని అడగ్గా,చిరునవ్వుతో “భయపడటానికి నేను ఎవరు?” అని ధైర్యంగా సమాధానం ఇచ్చారు.అనంతరం విమానం నుంచి దూకే సమయంలో “జై హింద్..జై భారత్..జై హరియాణా” అంటూ నినాదాలు చేయడం అక్కడున్న వారిని ఆకట్టుకుంది.ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా నెటిజన్లు తాత ధైర్యసాహసాలను ప్రశంసిస్తూ,”వయసు కాదు...మనసే మనిషిని గొప్పవాడిని చేస్తుంది”, “ఇలాంటి ఆత్మవిశ్వాసం ప్రతి ఒక్కరికీ ఆదర్శం” అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.కలలు కనడానికి,కొత్త సాహసాలు చేయడానికి,జీవితాన్ని ఆస్వాదించడానికి వయసు అడ్డంకి కాదు.ధైర్యం,ఆత్మవిశ్వాసం ఉంటే అసాధ్యం అనుకున్నదీ సాధ్యమేనని నిరూపించాడు ఈ భారతీయ తాత.

30వ వార్డులు మున్సిపల్ చైర్మన్ ఉమారాణి పర్యటన

-ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు..

-మీ యొక్క సమస్యలను అధికరణలతో పరిష్కరిస్తాను..

జూన్ 27 వార్త సాక్ష్యం

జిల్లా కేంద్రంలోని 30వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ క్షేత్రస్థాయి పర్యటన జిల్లా కేంద్రంలోని 30వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. వర్షాకాలం దృశ్యా వార్డులోని పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రహదారులు, తాగునీటి సరఫరా తదితర పౌర సమస్యలను ఆమె స్వయంగాపరిశీలించారు. సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్పఉమారాణి శ్రీనివాస్ స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, ఆయా సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించి, తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ గారు పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ప్రతి వార్డులో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఫాతిమా మజీద్,తాటి లావణ్య ప్రసాద్, మున్సిపల్ DE హన్మంతా రావు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధమైన నంబర్ ప్లేట్లతో

తిరుగుతున్న వాహనాలపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

-115 వాహనాలు సీజ్

జూన్ 27 వార్త సాక్ష్యం

తప్పు నంబర్ ప్లేట్లు, నిబంధనలకు విరుద్ధమైన నంబర్ ప్లేట్లు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై కఠిన చర్యలు ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి కరీంనగర్ నగరంలో ట్రాఫిక్ నిబంధనల అమలు, నేరాల నియంత్రణ, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. శనివారం వన్‌టౌన్ కార్నర్ వద్ద చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో నిబంధనలకు విరుద్ధమైన నంబర్ ప్లేట్లు, తప్పుగా అమర్చిన నంబర్ ప్లేట్లు, అలాగే నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య తమ సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 115 వాహనాలను సీజ్ చేశారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం సంబంధిత నిబంధనల మేరకు జరిమానాలు విధించడంతో పాటు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి మాట్లాడుతూ, ప్రతి వాహనానికి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా స్పష్టంగా కనిపించే హైసెక్యూరిటీ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ ఉండాలని తెలిపారు. నంబర్ ప్లేట్లను మార్చడం, స్టిక్కర్లు లేదా ఇతర డిజైన్లతో నంబర్లు కనిపించకుండా చేయడం, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇలాంటి నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్, అంజయ్యతో పాటు ట్రాఫిక్ ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వి.బి.జి.రామ్‌జీ బిల్లును వెంటనే రద్దు చేయాలి

-జూలై 1 గ్రామీణ సమ్మెను విజయవంతం చేయండి

-సీఐటీయూ,రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు

జూన్ 27 వార్త సాక్ష్యం

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వి.బి.జి.రామ్‌జీ బిల్లు గ్రామీణ పేదలు,వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ కూలీల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఉందని,ఈ బిల్లును వెంటనే రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు,రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి మాట్లాడుతూ,ఈ డిమాండ్ల సాధన కోసం జూలై 1న జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట నిర్వహించే గ్రామీణ సమ్మె, ధర్నాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో జీవనాధారంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం బలహీనపరిచే చర్యలను వెంటనే విరమించుకోవాలని వారు కోరారు.పని కోరిన కూలీలకు తగినంత ఉపాధి కల్పించడం లేదని,చేసిన పనులకు కూలి చెల్లింపులు వారాలు, నెలల తరబడి ఆలస్యమవుతున్నాయని ఆరోపించారు.నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచకపోవడంతో ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గించడం, పనిదినాలను పరిమితం చేయడం,సాంకేతిక నిబంధనల పేరుతో కూలీలపై ఆంక్షలు విధించడం వల్ల గ్రామీణ పేదల జీవనం సంక్షోభంలో పడిందని విమర్శించారు. ఇటువంటి పరిస్థితుల్లో వి.బి.జి.రామ్‌జీ బిల్లు అమల్లోకి వస్తే ఉపాధి అవకాశాలు మరింత తగ్గి,ఉపాధి హామీ చట్టం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే వి.బి.జి.రామ్‌జీ బిల్లును రద్దు చేసి,ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించడంతో పాటు,పని కోరిన ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించాలని,పెండింగ్ కూలి బకాయిలను వెంటనే చెల్లించాలని, పథకానికి తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. జూలై 1న నిర్వహించే గ్రామీణ సమ్మెలో ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కార్మికులు,రైతులు, మహిళలు, యువత, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్నతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లాలో అక్రమ వేటగాళ్ల ముఠా అరెస్ట్

-ఆపరేషన్ కవచ్’లో జంతువుల అక్రమ వేటగాళ్ల ముఠా గుట్టురట్టు 8 మంది నిందితుల అరెస్ట్

-5 నాటుతుపాకులు, 1 ఎయిర్ గన్, భారీగా వేట సామగ్రి, 2 మోటార్ సైకిళ్లు స్వాధీనం

-ఆపరేషన్ కవచ్‌లో మరో కీలక కేసు ఛేదించిన గాంధారి పోలీసులు

-నేరస్థులకు సింహస్వప్నం ‘ఆపరేషన్ కవచ్’- ప్రజల భద్రతే మా లక్ష్యం

-వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర

జూన్ 27 వార్త సాక్ష్యం

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ చట్టవ్యతిరేక అక్రమ కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “ఆపరేషన్ కవచ్” కార్యక్రమం మరోసారి అద్భుత పలితాన్ని ఇచ్చింది. అడవి జంతువుల అక్రమ వేటకు పాల్పడుతున్న 8 మంది సభ్యులు గల ముఠాను గాంధారి పోలీసులు పట్టుకోవడం, నేరస్తుల వద్ద నుంచి భారీగా నాటుతుపాకులు, పేలుడు పదార్థాలు, వేట సామగ్రిని స్వాధీనం చేసుకుని జిల్లాలో అక్రమ కార్యకలాపాలకు తావులేదని తెలియజేశారు. వివరాల్లోకి వెళితే ఈ నెల 24 న రాత్రి సమయంలో గాంధారి పోలీస్ స్టేషన్ పరిధిలోని మొండి సడక్ చౌరస్తా వద్ద గాంధారి ఎస్ఐ మహేందర్, పోలీసు సిబ్బంది “ఆపరేషన్ కవచ్” లో భాగంగా ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. రెండు మోటార్ సైకిళ్లపై ఐదుగురు వ్యక్తులు వచ్చి పోలీసుల వాహన తనిఖీలు ముమ్మరంగా చేయడం గమనించి కొంత దూరం నుండే వెనుదిరిగి పారిపోవడానికి ప్రయత్నించారు. గాంధారి ఎస్ఐ, సిబ్బంది వెంటనే స్పందించి, అత్యంత చాకచక్యంగా వారిని వెంబడించి పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద అక్రమ నాటుతుపాకులు, గన్‌పౌడర్, పొటాష్, స్టీల్ పెలెట్స్ (చెర్రలు), ఫెల్ట్స్ తదితర ప్రమాదకర వేట సామగ్రి లభ్యమవడంతో, పట్టుబడినవారు పొంతన లేని సమాధానాలు చెప్పడముతో పోలీసులు ఈ వ్యవహారాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని లోతైన దర్యాప్తు ప్రారంభించారు. జిల్లాలో అక్రమంగా తుపాకులు, పేలుడు పదార్థాలతో ముఠా సంచరిస్తున్న సమాచారాన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర సూచనల మేరకు పట్టుబడిన వారియొక్క పూర్తి నెట్‌వర్క్ ఛేదించడానికి, ఆయుధాలను రికవరీ చేయడానికి పక్కా ప్లాన్‌తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ దిశానిర్దేశంలో, ఎల్లారెడ్డి డీఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణలో.. సదాశివనగర్ సీఐ, గాంధారి, తాడ్వాయి ఎస్ఐ సిబ్బందితో కూడిన మూడు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి అత్యంత సమన్వయంతో విచారణను వేగవంతం చేశాయి. పోలీసుల విచారణలో పట్టుబడిన నిందితులు అడవి జంతువుల వేట కోసం అక్రమంగా నాటుతు పాకులను కొనుగోలు చేసి వినియోగిస్తున్నట్లు తెలిసింది. జంతువుల అక్రమ వేటకు అటవీ ప్రాంతానికి వెళ్లినప్పటికీ వర్షం పడడంతో అనుకూలించక వెనుతిరుగు సమయం లో పోలీసుల తనిఖీల్లో చిక్కినట్లు వెల్లడించారు. తనిఖీలలొ విస్లావత్ గోపీచంద్ నడుపుతున్న బజాజ్ మోటార్ సైకిల్‌పై ఒక వ్యక్తి నాటుతుపాకీతో ఉండగా, ఆంగోతి లక్ష్మణ్ నడుపుతున్న హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్‌పై విస్లావత్ నాను వేట సామగ్రి ఉన్న సంచితో, విస్లావత్ గణేష్ మరో నాటుతుపాకీతో ఉన్నట్లు పోలీసులు గుర్తించి స్పాట్ లోనే వారి నుండి 2 నాటుతుపాకులు, సామగ్రి, 2 బైకులను స్వాధీనం చేసుకున్నారు. నెట్‌వర్క్ గురించి ఆరా తీయగా సుమారు మూడు నెలల క్రితం ఆంగోత్ ధర్మ నాయక్, సలావత్ చందర్ ల మధ్యవర్తిత్వంలో, బాన్సువాడ మండలంలోని చిన్నరాంపూర్ గ్రామానికి చెందిన అస్లాం చావుస్ వద్ద నుంచి ఒక్కో నాటుతుపాకిని రూ.10,000/- చొప్పున కొనుగోలు చేసినట్లు నిందితులు విచారణలో వెల్లడైదన్నారు. తాము కొనుగోలు చేసిన మొత్తం ఐదు నాటు తుపాకులలో మూడింటికి ట్రిగ్గర్ మెకానిజంలు లేకపోవడంతో వాటిని గండివేట్ తండా సమీపంలోని వ్యవసాయ పొలంలో దాచిపెట్టినట్లు తెలిపారు. నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు ప్రత్యేక బృందాలు వెంటనే గండివేట్ తండా పరిసర ప్రాంతాల్లో గాలింపు సోదాలు నిర్వహించి, అక్కడ దాచిపెట్టిన మరో 3 నాటు తుపాకులను రికవరీ చశారు.ఈ కేసు దర్యాప్తును కొనసాగిస్తూ.. ప్రత్యేక బృందాలు చిన్నరాంపూర్ గ్రామ సమీపంలోని ఒక కోళ్ల ఫారం (పౌల్ట్రీ ఫామ్) వద్ద షెల్టర్ తీసుకున్న మిగతా నిందితులైన సలావత్ చందర్ (ఏ -6), ఆంగోత్ ధర్మ నాయక్ ఏ ధర్మ (ఏ -7), ప్రధానంగా నాటు తుపాకులు సరఫరా చేసిన అస్లాం చావుస్ (ఏ -8) లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి వేటకు ఉపయోగించే మరో 3 చాప్స్ (బర్రెల్స్), 1-ఎయిర్ గన్, 3-ట్రిగ్గర్ మెకానిజంలు, స్టీల్ పెలెట్స్ (చెర్రలు) లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్ ద్వారా అక్రమ వేట ముఠా యొక్క పూర్తి నెట్‌వర్క్ కామారెడ్డి పోలీసులు అరెస్ట్ చేసి కోర్ట్ ముందు హాజరుపరిచారు.

-అరెస్టు చేయబడిన నిందితులు

(ఏ -1) -- విస్లావత్ అరుణ్ , విస్లావత్ గోపిచంద్ (ఏ -2) -- ఆంగోత్ లక్ష్మణ్ (ఏ -3) విస్లావత్ నాను (ఏ -4) --విస్లావత్ గణేష్ (ఏ -5) -- ఏ 1 టూ ఏ 5 గండివేట్ తండా, గాంధారి మండలం, (ఏ 6) సలావత్ చందర్, హజీపూర్ గ్రామం, నస్రుల్లాబాద్. (ఏ -7) ఆంగోత్ ధర్మ నాయక్ ఏ ధర్మ, నాగధార్ రాంచందర్ తండా, నిజాంపేట్ మండలం, సంగారెడ్డి జిల్లా,(ఏ -8) అస్లాం చావుస్, చిన్నరాంపూర్ గ్రామం, బాన్సువాడ మండల ల నుండి స్వాధీనం చేసుకున్నారు. నాటు తుపాకులు-5, ఎయిర్ గన్-1, ట్రిగ్గర్ మెకానిజంలు- 3, చాప్స్ (బర్రెల్స్)- 3, మందుగుండు డ వేట సామగ్రి- స్టీల్ పెలెట్స్ (చెర్రలు), గన్‌పౌడర్, పొటాష్, ఫెల్ట్స్, ఇతర సామాగ్రి, వాహనాలు- 2 (బజాజ్ హెచ్ఎఫ్ డీలక్స్),అక్రమ ఆయుధాల సరఫరా, వన్యప్రాణుల వేట ముఠా నెట్‌వర్క్ ను సమర్థవంతంగా ఛేదించి, భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్న సదాశివనగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. సంతోష్ కుమార్, గాంధారి ఎస్ఐ మహేందర్, తాడ్వాయి ఎస్ఐ నరేష్, పోలీస్ సిబ్బంది సంతోష్, పెంటయ్య, హోంగార్డ్ వీరప్రసాద్‌లను కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించి వారికి నగదు బహుమతులు (రివార్డులు) అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో అక్రమ ఆయుధాల సంస్కృతికి, వన్యప్రాణుల వేటకు తావులేదని హెచ్చరించారు. నేరస్థులకు సింహస్వప్నంగా, ప్రజలకు రక్షణకు భరోసాగా “ఆపరేషన్ కవచ్” ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందని, చట్టవ్యతిరేక చర్యలపై ఉక్కుపాదం మోపుతామని జిల్లా యస్ పి రాజేష్ చంద్ర స్పష్టం చేశారు.

బిజినెస్

డేటా సెంటర్లలోకి బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్

హైదరాబాద్

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న కృత్రిమ మేధ (ఏఐ) టెక్నాలజీ సంస్థ బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ (బీసీఎ?సఎ?సఎల్) డేటా సెంటర్ల వ్యాపారంలోకి అడుగుపెట్టింది. కార్యకలాపాల విస్తరణలో భాగంగా ఒడిశాలోని గోపాల్‌పూర్ వద్ద 100 మెగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ సీఈఓ చంద్రశేఖర్ ముద్రగణం వెల్లడించారు. ఈ డేటా సెంటర్ కోసం మూడు దశల్లో 35 కోట్ల డాలర్ల వరకు పెట్టుబడులు పెట్టనున్నట్లు ఆయన వివరించారు. తదుపరి దశ విస్తరణలో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో డేటా సెంటర్లను ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. కాగా 2025-26లో కంపెనీ ఆదాయం రూ.1,002 కోట్లుగా ఉండగా.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27)లో రూ.3,000 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చంద్రశేఖర్ వెల్లడించారు. బ్లూ క్లౌడ్.. హెల్త్‌కేర్ విభాగంలో బ్లూహెల్త్, బ్లూకియోస్క్, బ్లూబయో, బయోస్టర్, బ్లూహెల్త్ పేరుతో పలు ఏఐ ఆధారిత సేవలందిస్తోందని చంద్రశేఖర్ వివరించారు. కంపెనీ హెల్త్‌కేర్ విభాగం.. క్యాన్సర్ సంబంధిత పరిశోధనల కోసం రూ.400 కోట్ల పెట్టుబడితో ఏపీలోని గుంటూరులో బయోబ్యాంక్‌ను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. కాగా కంపెనీ కార్యకలాపాల విస్తరణ కోసం భారత్‌తో పాటు ఆఫ్రికాలోని పలు దేశాలపై దృష్టి సారిస్తున్నట్లు చంద్రశేఖర్ పేర్కొన్నారు.

ఏఐతో భారత ఐటీకి కాసుల పంట!

న్యూఢిల్లీ:

సంప్రదాయ ఐటీ కంపెనీల సేవలను కృత్రిమ మేధ (ఏఐ) భర్తీ చేయవచ్చన్న ఆందోళనలను పరిశ్రమ నిపుణులు తోసిపుచ్చారు. భవిష్యత్‌లో భారత ఐటీ రంగానికి ఏఐ భారీగా ఆదాయం సమకూరనుందని న్యూయార్క్‌లో జరిగిన నాస్కామ్ యూఎస్ సీఈఓ ఫోరమ్‌లో వారన్నారు. ఏఐ యుగంలో కంపెనీల డిజిటల్ పరివర్తనానికి ఐటీ రంగం కీలకమని వారు పేర్కొన్నారు. దేశీయ ఐటీ కంపెనీలు ఏఐ సేవల ద్వారా ఇప్పటికే 1,000-1,200 కోట్ల డాలర్ల (రూ.95,000-1,14,000 కోట్లు) మేర ఆదాయాన్ని గడిస్తున్నాయని, దాదాపు 25 శాతం కంపెనీల ఏఐ ప్రయోగాలు ఉత్పత్తి దశకు చేరుకున్నాయని ఇండస్ట్రీ అసోసియేషన్ నాస్కామ్ తెలిపింది. ఈ అసోసియేషన్ ఇంకా ఏమన్నదంటే. ఏఐ ఉత్పాదకత ప్రయోజనాలను అందించడంతో పాటు ప్రామాణిక, పునరావృత పనులను కుదిస్తుంది. అలాగే, సాంకేతిక సమన్వయం,డేటా సంసిద్ధత, అప్లికేషన్ మోడ్రనైజేషన్, ఏఐ గవర్నెన్స్, సైబర్ సెక్యూరిటీ, ఏజెంట్ మేనేజ్‌మెంట్‌తో పాటు ఇండస్ట్రీ ఆధారిత పరిష్కారాలకు గిరాకీని విస్తరింఎ ేజేయనుంది. ఇప్పటికే 20 లక్షలకు పైగా ఐటీ ఇంజనీర్లు ఏఐలో నైపుణ్యం కలిగి ఉన్నారు. 1-2 లక్షల మంది అడ్వాన్స్‌డ్ ఏఐలో శిక్షణ తీసుకున్నారు. దాదాపు 85 శాతం టెక్నాలజీ సేవల కంపెనీలు ఏజెంటిక్ ఏఐ ప్లాట్‌ఫామ్స్‌ను కలిగి ఉన్నాయి.



ఏజెంటిక్ ఏఐ సేవలు ఐటీ కంపెనీలకు 2030 నాటికి 30,000 -40,000 కోట్ల డాలర్ల (రూ.28.50-38 లక్షల కోట్లు) ఆదాయ అవకాశాలను సృష్టించే అవకాశాలున్నాయి.ఐటీ రంగ విస్తరణలోనూ సమూల మార్పులు జరగనున్నాయి. భవిష్యత్ వృద్ధి సిబ్బంది పెంపుపై తక్కువగా.. ప్లాట్‌ఫామ్స్, డొమైన్ సొల్యూషన్స్, ప్రొప్రైటరీ అసెట్స్, అవుట్‌కమ్ ఆధారిత డెలివరీపై అధికంగా ఆధారపడనుంది. బిజినెస్ ప్రాసెస్ సేవలు ప్రస్తుత లావాదేవీల ఎగ్జిక్యూషన్ నుంచి ఇంటెలిజెన్స్ ఆపరేషన్స్‌కు మారనున్నాయి. సిబ్బంది కేవలం పర్యవేక్షణ, ఎక్సెప్షన్ హ్యాండ్లింగ్, అనలిటిక్స్, డిసిషన్ సపోర్ట్‌కు మాత్రం పరిమితం కానున్నారు.

చల్లారుతున్న చమురు మంట

న్యూఢిల్లీ:

పెరుగట విరుగుట కొరకే అనే సామెత ముడి చమురు ధర విషయంలో మరోసారి రుజువవుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడితో చుక్కలంటిన ముడి చమురు ధర ప్రస్తుతం నేలచూపులు చూస్తోంది. శుక్రవారం అంతర్జాతీయ మార్కెట్లో బ్యారల్ బ్రెంట్ రకం ముడి చమురు ధర 70 డాలర్లకు దిగి వచ్చింది. ఒక దశలో ఇది 69 డాలర్లకు చేరి ఇంట్రాడే కనిష్ఠ స్థాయిని కూడా తాకింది. ఇది ఏడాది ఫిబ్రవరిలో యుద్ధం ప్రారంభమైనపుడు ఉన్న ధర కంటే తక్కువ.

-మరింత కిందికి!

తీవ్ర బేరసారాల తర్వాత ఎట్టకేలకు అమెరికా-ఇరాన్ మధ్య 60 రోజుల శాంతి ఒప్పందం కుదిరింది. దీంతో ఇరాన్ కూడా తన వద్ద భారీగా పేరుకుపోయిన చమురును ఎగుమతి చేసేందుకు సిద్ధమవుతోంది. ఇరాన్ పెట్రోలియం శాఖ మంత్రి ఇందుకోసం ఇటీవలే మన దేశానికి వచ్చి వెళ్లారు. పశ్చిమాసియాలోని ఇతర దేశాలతో పోలిస్తే బ్యారల్‌కు 3 నుంచి 4 డాలర్ల డిస్కౌంట్‌తో భారత్‌కు చమురు సరఫరా చేసేందుకు సిద్ధమని ఈ పర్యటనలో ఆయన భారత్‌కు ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం. మరోవైపు యుద్ధం చల్లారడంతో ఇతర గల్ఫ్ దేశాలూ భారీగా చమురు ఎగుమతులకు సిద్ధమయ్యాయి. దీంతో త్వరలోనే బ్యారల్ చమురు ధర 60 నుంచి 65 డాలర్లకు దిగి వచ్చే అవకాశం ఉందని మార్కెట్ వర్గాల అంచనా.

-వృద్ధికి ఊతం

ఈ యుద్ధంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మన ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు అంచనాలను అంతర్జాతీయ పరపతి రేటింగ్ సంస్థలు 6.5 శాతానికి కుదించేశాయి. ఇప్పుడు యుద్ధం చల్లారడంతో అంతర్జాతీయ ఇనట?్వస్టమెంట్ బ్యాంక్ గోల్డ్‌మన్ శాక్స్.. భారత జీడీపీ వృద్ధి రేటును 6.5 శాతం నుంచి 6.8 శాతానికి పెంచింది. రిటైల్ ద్రవ్యోల్బణ అంచనాలనీ 4.6 శాతం నుంచి 4.4 శాతానికి కుదించింది. కరెంట్ ఖాతా లోటు (సీఏడీ) జీడీపీలో 1.1 శాతం మించక పోవచ్చని తెలిపింది.

అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీ రద్దు.. ఎందుకంటే!

స్పోర్ట్స్

స్పోర్ట్స్ డెస్క్:

ఐర్లాండ్‌తో జరిగిన తొలి టీ20లో భారత్ జట్టు ఘోరంగా ఓడిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మ మాత్రమే రాణించాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా ఈ ఓపెనింగ్ బ్యాటర్ మాత్రం దూకుడుగానే ఆడుతూ స్కోరు బోర్డుపై పరుగులు జమ చేశాడు. ఈ క్రమంలోనే అభిషేక్ శర్మ 19 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. ఇందుకు సంబంధించిన బీసీసీఐ ట్వీట్ కూడా చేసింది.అభిషేక్ శ్మర సైతం తన కెరీర్‌లోని మరో హాఫ్ సెంచరీని చేసినట్లు సెలబ్రేట్ చేసుకున్నాడు. అయితే, ఆ వెంటనే 7.6వ ఓవర్‌లో లియామ్ మెకర్తీ బౌలింగ్‌లో బెంజమిన్‌కు క్యాచ్ ఇచ్చి అభిషేక్ శర్మ పెవిలియన్‌కు చేరాడు. ఇక్కడే ఓ ట్విస్ట్ చోటుచేసుకుంది. అభిషేక్ శర్మ చేసిన అర్ధ సెంచరీ రద్దైంది. అతడి హాఫ్ సెంచరీని రద్దు చేసినట్లు స్కోరు బోర్డులో రివైజ్డ్ స్కోరు వచ్చింది. దీంతో కాసేపు అభిమానులు షాకయ్యారు. ఇందుకు కారణం మూన్‌డ్రా బౌలింగ్ (భారత్ ఇన్నింగ్స్ 5వ ఓవర్)లో అభిషేక్ శర్మ సింగిల్ తీశాడు. అయితే, ఆ తర్వాత అది లెగ్‌బైగా తేలింది.



యూఎస్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ సెమీస్‌కు రౌనక్

స్పోర్ట్స్ డెస్క్:

యూఎస్ ఓపెన్ 300 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు అదరగొట్టేస్తున్నారు. పురుషులు, మహిళల విభాగంలో ముగ్గురు ప్లేయర్లు సెమీస్‌కు దూసుకెళ్లారు. మహిళల సింగిల్స్‌లో దేవికా సిహాగ్ విజయం సాధించగా.. పురుషుల విభాగంలో కిదాంబి శ్రీకాంత్, రౌనక్ చౌహాన్ సెమీ ఫైనల్స్‌లో అడుగు పెట్టారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 18 ఏళ్ల యువ షట్లర్ రౌనక్ చౌహాన్ ఇప్పుడు బ్యాడ్మింటన్‌లో హాట్ టాపిక్‌గా మారాడు. ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో టాప్ సీడ్, 6వ ర్యాంకర్ అయిన టియెన్ చెన్‌ను వరుస గేమ్‌లలో 21-17, 26-24 తేడాతో ఓడించి రౌనక్.. క్వార్టర్స్‌కు చేరుకున్నాడు. క్వార్టర్స్‌లోనూ కేవలం 38 నిమిషాల్లోనే ఇజ్రాయెల్ టాప్ ప్లేయర్ మిషా జిల్బెర్‌మన్‌ను చిత్తు చేశాడు. 23-21, 21-11 తేడాతో విజయం సాధించాడు. దీంతో తొలిసారి మెగా టోర్నీ సెమీస్‌లో అడుగు పెట్టాడు. మరో సింగిల్స్‌లో సీనియర్ ప్లేయర్ కిదాంబి శ్రీకాంత్ 21-9, 12-21, 21-8 తేడాతో చైనీస్ తైపీ ప్లేయర్ లియావో జౌఫును ఓడించాడు. ఇవాళ జరగనున్న సెమీస్‌లో జపాన్‌కు చెందిన నాలుగో సీడ్ యుదై ఒకిమోటోతో శ్రీకాంత్ తలపడతాడు. మహిళల సింగిల్స్‌లో దేవిక మరోసారి నిలకడైన ప్రదర్శనతో జపాన్ ప్లేయర్ రికో గుంజిని 22-20, 21-19 తేడాతో ఓడించింది. రెండు గేమ్‌ల చివరి దశల్లోనూ సంయమనం కోల్పోకుండా ఆడిన దేవిక..డెన్మార్క్ క్రీడాకారిణి లైన్ క్రిస్టోఫర్సన్‌తో సెమీఫైనల్ పోరుకు సిద్ధమైంది.

ఫిఫా ప్రపంచ కప్ 2026: చరిత్ర సృష్టించిన కాబో వెర్డె

స్పోర్ట్స్ డెస్క్:

ఫిఫా ప్రపంచ కప్ 2026లో సంచలనం నమోదైంది. ఆఫ్రికా ఖండంలోని అతి చిన్న దేశాల్లో ఒకటైనా కాబో వెర్డె ఫిఫా వరల్డ్ కప్‌లో చరిత్ర సృష్టించింది. కేవలం 5.30 లక్షల జనాభా కలిగిన ఈ చిన్న దేశం ఇప్పుడు వరల్డ్ కప్ నాకౌట్‌కు చేరుకుని అందరిన ఆశ్చర్యానికి గురి చేసింది. 2010లో స్లోవేకియా తర్వాత ప్రపంచ కప్‌లో గ్రూప్ దశ నుంచి ముందంజ వేసిన తొలి అరంగేట్ర జట్టుగా కాబో వెర్డె నిలిచింది. అలాగే 2006లో ఘనా తర్వాత నాకౌట్‌కు చేరిన తొలి ఆఫ్రికన్ జట్టు కూడా ఇదే కావడం విశేషం.తొలిసారి ఫిఫా ప్రపంచ కప్ టోర్నీ బరిలోకి దిగిన ఈ జట్టు.. ఆడిన మూడు మ్యాచుల్లో ఒక్కదాంట్లో కూడా విజయం సాధించలేదు. అయినా, రౌండ్ 32కు చేరుకొని వార్తల్లోకెక్కింది. గ్రూప్-హెచ్‌లో స్పెయిన్, ఉరుగ్వే, సౌదీ అరేబియా జట్లతో కాబో వెర్డె బరిలోకి దిగింది. స్పెయిన్ మూడు మ్యాచుల్లో రెండు విజయాలు, ఒక డ్రాతో అగ్రస్థానంలో నిలిచింది. కాబో వెర్డె మాత్రం ఆడిన మూడు డ్రాలు చేసుకుని రెండో స్థానంతో నాకౌట్‌కి చేరింది. నాకౌట్‌లో జులై 3న బలమైన అర్జెంటీనాతో ఈ జట్టు తలపడనుంది.మరోవైపు స్పెయిన్ చేతిలో 1-0 తేడాతో ఉరుగ్వే ఓటమిపాలైంది. దీంతో సౌదీ అరేబియాతోపాటు ఉరుగ్వే ఇంటిముఖం పట్టాయి. అలానే ఫిఫా ప్రపంచ కప్‌లో ఫ్రాన్స్ దూసుకెళ్తోంది. హ్యాట్రిక్ విజయాలతో గ్రూప్-ఐ లో అగ్రస్థానంతో నాకౌట్‌కు చేరుకుంది. ఇవాళ జరిగిన మ్యాచ్‌లో 4-1 తేడాతో నార్వేపై విజయం సాధించింది. ఇదే గ్రూప్ నుంచి సెనెగల్ 5-0 తేడాతో ఇరాక్‌ను ఓడించింది. దీంతో ఫ్రాన్స్, నార్వే, సెనెగల్ నాకౌట్‌కు చేరుకున్నాయి.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం
Editor : SAGINALA RAVI KUMAR
తెలుగు దిన పత్రిక

విజయ్ సీఎం అయితే రజనీకాంత్ కంగ్రాట్స్ చెప్పలేదని ట్రోల్స్– విష్ణు విశాల్ ఫైర్

-విజయ్ సీఎం అయితే తనకు అసూయ ఎందుకుంటుందన్న రజనీ
-రజనీలాంటి గొప్ప వ్యక్తి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చిందంటూ విష్ణు విశాల్ ఫైర్
-మౌనాన్ని వ్యక్తిగత శత్రుత్వంగా మార్చి చూడొద్దని హితవు

దళపతి విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సూపర్ స్టార్ రజనీకాంత్ ఆయనకు కంగ్రాట్స్ చెప్పలేదంటూ సోషల్ మీడియాలో నెగెటివ్ ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, రజనీకాంత్ మీడియా ముందుకు వచ్చి "విజయ్ సీఎం అయితే నాకెందుకు అసూయ ఉంటుంది? నేను ఏం మాట్లాడినా తప్పుగా అర్థం చేసుకుంటున్నారు" అంటూ అసహనం వ్యక్తం చేయాల్సి వచ్చింది. తాజాగా ఈ ఇష్యూపై కోలీవుడ్ నటుడు విష్ణు విశాల్ తీవ్రంగా స్పందించారు. తన తాజా చిత్రం 'మట్టి కుస్తీ 2' ప్రమోషన్స్ వేదికగా విష్ణు విశాల్ స్పందిస్తూ... నాలుగు రోజులు ఎవరైనా సెలబ్రిటీ మౌనంగా ఉంటే చాలు.. సొంతంగా ఊహాగానాలు రాసేస్తున్నారని మండిపడ్డారు. కొన్ని విషయాల్లో రజనీకాంత్ సైలెంట్‌గా ఉన్నందుకు ఆయనపై నెగెటివిటీ స్ప్రెడ్ చేశారని విమర్శించారు. చివరకు తలైవా మైక్ ముందుకు వచ్చి... తనకు విజయ్‌పై ఎలాంటి కుళ్లు లేదని క్లారిటీ ఇచ్చుకోవాల్సి రావడం చాలా బాధాకరమన్నారు. భారతీయ సినీ రంగంలో రజనీకాంత్ సాధించిన విజయాలు, ఆయన ఇమేజ్ వేరే లెవెల్ అని విష్ణు చెప్పారు. అలాంటి గొప్ప వ్యక్తికి ఇంకొకరిపై అసూయ ఉందనడం సరి కాదని అన్నారు. సినిమా రంగంలో ఉండే మౌనాన్ని వ్యక్తిగత శత్రుత్వంగా మార్చి చూడొద్దని సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లకు విజ్ఞప్తి చేశారు.

కుమార్తె అవంతిక పెళ్లి... ఖుష్బూ భావోద్వేగ పోస్ట్

ప్రముఖ నటి, బీజేపీ నేత ఖుష్బూ సుందర్ ఇంట పెళ్లి బాజాలు మోగడం తెలిసిందే. ఖుష్బూ కుమార్తె అవంతిక సుందర్‌కు శ్రావణ్ శ్రీనివాసన్‌తో వివాహం జరిగింది. ఈ సంతోషకరమైన వార్తను పంచుకుంటూ ఖుష్బూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక సుదీర్ఘమైన, భావోద్వేగభరితమైన పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆనందంతో తమ కళ్లు చెమర్చాయని, ఇది తమ జీవితంలో మర్చిపోలేని మధుర క్షణమని ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. "ఈ సమయంలో ఆనందంతో మాకు మాటలు రావడం లేదు. తల్లిదండ్రులుగా, కుటుంబమే మాకు సర్వస్వం. పెళ్లిళ్లు స్వర్గంలో నిశ్చయమవుతాయని మేము నమ్ముతాం. మా ప్రియ కుమార్తె అవంతిక సుందర్‌కు, శ్రావణ్ శ్రీనివాసన్‌కు 2026 జూన్ 25న వివాహం జరిగిందని తెలియజేస్తున్నాం" అని ఆమె పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల ప్రేమ, ఆప్యాయతల మధ్య ఈ వివాహ వేడుక జరిగిందని, అందరి ఆత్మీయత ఈ వేడుకను ఎంతో మ్యాజికల్‌గా మార్చిందని ఖుష్బూ వివరించారు. ఇది చాలా కొద్దిమందితో, నిరాడంబరంగా జరుపుకున్న వేడుక అని, తమ పిల్లలు కోరుకున్నట్టే ఈ పెళ్లిని జరిపించడం తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు.

వైజాగ్‌లో 'మా ఇంటి బంగారం' విజయోత్సవంసీక్వెల్ ఉంటుందని ప్రకటన

నటి సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం ఘన విజయం సాధించిన సందర్భంగా చిత్ర బృందం విశాఖపట్నంలో విజయోత్సవ వేడుకను నిర్వహించింది. శుక్రవారం సాయంత్రం ఆర్‌కే బీచ్ సమీపంలోని గోకుల్ పార్క్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి సందడి చేశారు. ఇదే వేదికపై సినిమాకు సీక్వెల్ ఉంటుందని నిర్మాత రాజ్ నిడిమోరు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ, సినిమా విడుదలకు ముందు ఫలితంపై కొంత ఆందోళన చెందినప్పటికీ, ప్రేక్షకులు ఈ చిత్రాన్ని విశేషంగా ఆదరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనారోగ్యం తర్వాత తాను తిరిగి సినిమాల్లో నటించడానికి తన భర్త, నిర్మాత రాజ్ నిడిమోరు అందించిన ప్రోత్సాహం మరువలేనిదని ఆమె పేర్కొన్నారు. విశాఖ ప్రజలు తనపై ఎల్లప్పుడూ చూపే ప్రత్యేక అభిమానాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

ప్రముఖ నటుడు, దర్శకుడు భాగ్యరాజ్ కన్నుమూత

-చెన్నైలో గుండెపోటుతో తుదిశ్వాస
-25కు పైగా చిత్రాలకు దర్శకత్వం
-75కు పైగా సినిమాల్లో నటన
-తెలుగులోనూ నటించిన దిగ్గజం
-ఎంజీఆర్ వారసుడిగా ప్రశంసలు
-ఆఖ్రీ రాస్తాతో హిందీలోనూ గుర్తింపు

ప్రముఖ తమిళ దర్శకుడు, నటుడు, కథా రచయిత కె. భాగ్యరాజ్ (73) గుండెపోటుతో చెన్నైలో కన్నుమూశారు. ఇటీవలే ఆయన నటి ఖుష్బూ కుమార్తె వివాహ వేడుకకు గోవాలో హాజరయ్యారు. ఇంతలోనే తుదిశ్వాస విడవడం సినీ పరిశ్రమను విషాదంలోకి నెట్టింది. తమిళనాడులోని ఈరోడ్ జిల్లాలో భాగ్యరాజ్‌గా జన్మించారు. ప్రముఖ దర్శకుడు భారతీరాజా వద్ద సహాయ దర్శకుడిగా సినీ ప్రయాణం ప్రారంభించారు. అనంతరం దర్శకుడిగా, కథా రచయితగా, నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. మధ్యతరగతి కుటుంబాల జీవనశైలిని ప్రతిబింబించే కథలు, సహజమైన సంభాషణలు, భావోద్వేగాలతో కూడిన చిత్రాలకు ఆయన పెట్టింది పేరు. 1980, 1990 దశకాల్లో తమిళ సినీ పరిశ్రమలో అత్యంత విజయవంతమైన దర్శకుల్లో ఒకరిగా నిలిచారు. కెరీర్‌లో 25కు పైగా చిత్రాలకు భాగ్యరాజ్ దర్శకత్వం వహించారు. 75కిపైగా సినిమాల్లో నటించారు. ముందానై ముడిచ్చు, అంధా 7 నాట్కల్, డార్లింగ్ డార్లింగ్ డార్లింగ్ వంటి చిత్రాలు ఆయనకు చిరస్థాయి గుర్తింపు తెచ్చాయి. తెలుగులోనూ కుబేర, 35, సీత, రెడ్ అలర్ట్, మేం వయసుకు వచ్చాం వంటి చిత్రాల్లో మెరిశారు. హిందీలోనూ ఆఖ్రీ రాస్తా చిత్రానికి దర్శకత్వం వహించారు. అమితాబ్ బచ్చన్, శ్రీదేవి, జయప్రద ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. భాగ్యరాజ్ సేవలను గుర్తించిన అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి, నటుడు ఎంజీఆర్.. సినీ రంగంలో తన వారసుడిగా ఆయనను ప్రశంసించడం విశేషం. భాగ్యరాజ్‌కు భార్య పూర్ణిమ భాగ్యరాజ్, కుమారుడు శంతను భాగ్యరాజ్, కుమార్తె శరణ్య ఉన్నారు.

'బ్లాస్ట్' (నెట్ ఫ్లిక్స్) మూవీ రివ్యూ!

కోలీవుడ్ నుంచి ఒక యాక్షన్ థ్రిల్లర్ ఇటీవల థియేటర్లకు వచ్చింది. అర్జున్ .. అభిరామి .. ప్రీతి ముకుందన్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఆ సినిమా పేరే 'బ్లాస్ట్'. ఏజీఎస్ బ్యానర్ పై నిర్మితమైన ఈ సినిమాకి సుభాష్ కె రాజ్ దర్శకత్వం వహించాడు. తెలుగులో ఈ సినిమాకి పెద్దగా పబ్లిసిటీ లేకపోవడం వలన, ఆశించిన స్థాయి రెస్పాన్స్ కనిపించలేదు. అయితే తమిళనాట మాత్రం ఈ సినిమా మంచి వసూళ్లను రాబట్టింది. 18 కోట్లతో నిర్మితమైన ఈ సినిమా, ప్రపంచవ్యాప్తంగా 70 కోట్లకి పైగా వసూళ్లను సాధించింది. అలాంటి ఈ సినిమా 5 భాషల్లో ఈ నెల 25 నుంచి 'నెట్ ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతోంది. రాజారామ్ (అర్జున్) అతని భార్య నీలవేణి (అభిరామి) కూతురు 'నీల' ((ప్రీతీ ముకుందన్) తమ్ముడు ఈశ్వర్ (వివేక్ ప్రసన్న) కలిసి నివసిస్తూ ఉంటారు. రాజారామ్ అతని భార్య ఇద్దరూ కూడా మార్షల్ ఆర్ట్స్ కుటుంబాల నుంచి వచ్చినవారే. ఇద్దరికీ మార్షల్ ఆర్ట్స్ లో మంచి ప్రవేశం ఉంటుంది. అందువలన తమ కూతురు 'నీల'కి కూడా మార్షల్ ఆర్ట్స్ నేర్పిస్తారు. అవమానం .. అన్యాయం జరిగినప్పుడు ఎలా రియాక్ట్ కావాలనేది తండ్రి నుంచి 'నీల' నేర్చుకుంటుంది. రాజారామ్ చిన్న పిల్లలకు కరాటేలో శిక్షణ ఇస్తుంటాడు. ఆయన భార్య మిషన్ కుడుతుంటుంది. 'నీల' ఒక వైపున జాబ్ చేస్తూనే .. మరో వైపున మెడికల్ షాప్ లో బాబాయ్ కి సాయం చేస్తుంటుంది. ఇది ఇలా ఉండగా వరుణ్ దయాళన్ (జాన్ కొక్కెన్) 7వేల కోట్ల ప్రాజెక్టు ఒకటి ప్లాన్ చేస్తాడు. ఆ ప్రాజెక్టు కారణంగా 800 వందల కుటుంబాలు నివసించే ఒక చిన్నపాటి గ్రామం సమాధి అవుతుంది. ఆ ప్రాజెక్టు ముందుకు వెళ్లడానికి ఒక మినిస్టర్ కి వరుణ్ వెయ్యి కోట్లు లంచంగా ఇవ్వాల్సి వస్తుంది. వాటిని మినిస్టర్ ట్రస్ట్ పేరుతో ఉన్న ఎకౌంట్ కి 'వైట్' గా పంపించడం కోసం వరుణ్ ఏర్పాటు చేస్తాడు. అందుకోసం మూడు అంచెల పద్ధతిలో కృపాలన్ .. అబ్రహం .. శివ అనే ముగ్గురు అనుచరులను నియమిస్తాడు. ఆ వెయ్యి కోట్లకి సంబంధించిన 'కోడ్' గా ఒక 100 రూపాయల నోటు ఉంటుంది. అది అబ్రహం దగ్గర ఉంటుంది. అయితే ఒక చిన్న పొరపాటు కారణంగా అది 'శివ' పర్స్ లోకి వెళుతుంది. అనుకోకుండా పోలీసులకు పట్టుబడిన అబ్రహం, గాయాలతో అక్కడి నుంచి తప్పించుకుంటాడు. అతనికి అవసరమైన టాబ్లెట్స్ కోసం ఈశ్వర్ మెడికల్ షాప్ కి వెళ్లిన టోబీ, అక్కడున్న 'నీల'తో గొడవ పడతాడు. అది కాస్తా కృపాలన్ గ్యాంగ్ రాజారామ్ ఇంటిని వెతుక్కుంటూ వచ్చేలా చేస్తుంది. రాజారామ్ ఫ్యామిలీ అంతా కలిసి ముగ్గురు రౌడీలను చంపేసి, గొయ్యితీసి పాతేస్తారు. ఆ ముగ్గురులో శివ ఒకడు .. అతని జేబులోని పర్సులోనే వెయ్యి కోట్లకి సంబంధించిన 100 నోటు ఉంటుంది. ఆ 100 నోటు కోసం వరుణ్ రంగంలోకి దిగుతాడు. ఫలితంగా రాజారామ్ ఫ్యామిలీ ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందనేది మిగతా కథ. ఈ కథ మొదలైనప్పుడు .. ఓ తండ్రీ కూతుళ్ల అనుబంధానికి సంబంధించిన ఒక ఎమోషనల్ డ్రామా అనిపిస్తుంది. తమ పని తాము చేసుకుపోతున్న ఒక మిడిల్ క్లాస్ ఫ్యామిలీ చుట్టూ తిరిగే కథగా కనిపిస్తుంది.

PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.